
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
14.1.2024



# భారతీయ ఆధునిక వైజ్ఞానిక శాస్త్ర సప్తర్షులు

## ఛైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
ఛైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

**తిరుమల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారికి రాష్ట్ర ముఖ్య మంత్రి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయి తీగా వస్తోంది. అయితే ఈసారి రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవలే రాష్ట్రంలో హిందూ దేవా లయాలపై దాడులు జరిగిన నేపథ్యంలో సీఎం జగన్ ఆచరించే క్రైస్తవ మతం ప్రస్తావన ముందు కొచ్చింది. దీంతో తప్పని సరిగా డిక్లరేషన్ ఇవ్వాల్సిందేన ని హిందూ సంస్థలు, పలువురు పీఠాధిపతులతో పాటు బిజెపి, టిడిపి, జనసేనలు పట్టుబడుతున్నాయి. ఈ విషయంలో మీ అభిప్రాయమేంటి?**

**– రాజనరసింహ, తిరుపతి**

గత పదేళ్లలో సీఎం జగన్ పలుమార్లు శ్రీవారిని దర్శించుకున్నా డిక్లరేషన్ ప్రస్తావన పెద్దగా రాలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఏడాది కూడా బ్రహ్మోత్సవాలకి వచ్చేసారు అప్పుడూ ఈ ప్రస్తావన రాలేదు. అయితే ఇటీవల కాఆలంలో ఊహించని విధంగా జరుగుతున్న హిందూ ఆలయాలపై దాడులకి తోడుగా మంత్రులు విగ్రహం విరిగితే ం పోయింది. రథం కాలితే కోటి పెట్టి చేయిస్తాం. దుర్గగుడి ఆలయంలో సింహాలు పోతే దాంతో అంతస్తులు కట్టేస్తారా అంటూ చేసిన వీరంగాలే హిందూ సమాజంలో అగ్ని రాజేసిందనటంలో సందేహం లేదు. దీనికి తోడు బిజెపి పిలుపు అందుకుని అటు అమలాపురం కానీ, ఇటు చలో లోటస్ పాండ్ కానీ వచ్చిన బిజెపి కార్యకర్తలను, విశ్వ హిందూ పరిషత్ నేతలను ఎక్కడి కక్కడ నిర్భంధించడం మరింత ఆగ్రహావేశాలకు గురిచేసింది. గతంలో సోనియా గాంధీ, రాజశేఖర్ రెడ్డి తిరుమల వచ్చినప్పుడు డిక్లరేషన్ ఇవ్వలేదు కనుక స్వామిని దర్శించేందుకు వచ్చిన అన్యమతస్తులు ఇవ్వాన వసరం లేదని అటు మంత్రి కొడాలి నాని, ఇటు వైవి సుబ్బారెడ్డి అనటం తో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఏకం గా సీఎం జగన్ అన్య మతస్తుడైనందు వల్ల కచ్చితంగా డిక్లరేషన్ కోసం పట్టుబట్టాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారనిపిస్తోంది.

చివరికి వైవి సుబ్బారెడ్డి తను సిఎం జగన్ కు మినహా యింపు ఉండాలనే అన్నాననంటూ మాట సర్దుకున్నారు. అయినప్పటికీ ఆగ్రహావేశాలు చల్లార లేదు. చివరకి గరుడోత్సవం రోజున జగన్ రాక, తిరునామం తో పంచెకట్టి మరీ పీతాంబరాలు స్వామివారికి అర్పించడం కూడా జరిగి పోయింది. ఎలాంటి డిక్లరేషన్ తతంగం లేకుండానే. కానీ అధికార పక్షం ఈ విషయంలో తేనె తుట్టని కదిపినట్టే కనిపిస్తోంది. ప్రస్తుతం అంతా సాఫీగా జరిగి పోయినా రానున్న రోజులలో హిందూ సంఘాలు ప్రతి విషయంలో సూటిగా వ్యవహరించే సందర్భాలు ఉండొచ్చు. వ్యక్తిగా నాకైతే చట్టాలు చేసిన మనమే గతంలో తోసిరాజిల్లి ప్రవర్తించాం కనుక ఇప్పుడు అలానే సాగించాలనుకోవటం సరికాదేమో. రాష్ట్రపతిగా ఉన్న అబ్దుల్ కలాం కానీ, నాటి ప్రధాని ఇందిరా గాంధీ కానీ అడిగి మరీ డిక్లరేషన్లు ఇచ్చిన విధానాలు ఎందుకు మనం పరిగణలోనికి తీసుకోకూడదని నేతలు ఆలోచించాలి. ఇలా డిక్లరేషన్ ఇవ్వడం వల్ల మన హుందా తనం సమాజంలో పెరుగుతుందని భావిస్తే మంచిది. ఇక ముందు అయినా చట్టాలను మనమే ఆచరించి చూపడం ద్వారా మార్గదర్శకులవుతాం అని భావించాలి కానీ అడ్డదిడ్డంగా ఆలయం నీ బాబు కట్టించాడ లాంటి వాదనలతో మన పరువు మరింత దిగజారుతోందని భావిస్తే మంచిదని నా అభిప్రాయం.

**ఆంధ్రప్రదేశ్‌లో అధిక టెస్టులు నిర్వహించడం వల్లే కరోనా ఉధృతంగా ఉన్నట్టు కనిపిస్తోందని అధికార పార్టీ చెప్పుకుంటోంది. టెస్టుల్లో వచ్చేవి కొన్నయితే లోలోన లెక్కలు దాచేస్తున్నారంటూ విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇది నిజమేనంటారా?**

**అడపా ఆంజనేయులు, విశాఖపట్నం**

అవును ఈ రెండు విషయాలూ యదార్ధమే. అయితే ఎవరి వాదనలు వారివి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ కేసులు భారీగా తగ్గుముఖం పట్టినట్టే ఉంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో కాస్త శాంతించినట్లు కనిపిస్తోంది. ఈ రెండు జిల్లాల్లో మాత్రం కరోనా కేసులు భారీగా నమోద వుతున్నాయి. దీంతో ఈ రెండు జిల్లాల్లో పరిస్థితి ఆందో ళనకరంగా మారింది. ఈ రెండు జిల్లాల్లో కలిసి గత వారంలో 1.44 లక్షలకు పైగా కేసులు నమోద య్యాయి. తూర్పు గోదావరిలో 86,507 మందికి, పశ్చిమ గోదావరి జిల్లాలో 57,746 మందికి కరోనా పాజిటివ్ అని తేలింది.

అలాగే ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా డిశ్చార్జిలు కూడా పెరిగాయి. అలాగే రాష్ట్రంలో కరోనా వైరస్ మరణాలు కూడా స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. గతంలో ప్రతి రోజూ 90కి పైగా కరోనా మరణాలు సంభవించేవి. ఇవి కాస్త తగ్గాయి. అంటే కొంత ఊరట కలిగించే అంశమే. అయితే ప్రస్తుతం కళాశాలలు, బార్లు తిరిగి తెరవటంతో కోవిడ్ ఉధ్రతం అవుతుందన్న ఆందోళన లేక పోలేదు. అయితే కోవిడ్ కారణంగా ఉపాధి కోల్పోతున్న వారి సంఖ్య కూడా క్రమంగా పెరుతుండటం గమనార్హం.

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

# అసమాన కలం యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్

## లెజెండ్



పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృాఎణప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృాత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధ త కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుం దని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు.షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడిం ది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడై నాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... షోయబుల్లా గాంధీ అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణిం చడంలో నిబద్ధ తను, మొండితనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపు తున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసిం చని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య ఆకాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృాఎత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు.

మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు తేజ్ పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లా ఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం రయ్యత్ పత్రికను మూసి వేయించింది.

నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృాఎష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది.

బూర్గుల రామకృాష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. ఇమ్రోజ్ దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృాఎష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు.ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు.కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ధ పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు.

1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్ర బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది. లక్ష్య సాధనలో ప్రాణత్యాగానికి సైతం వెనుకాడక అమరుడై, జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచాడు పోరుగడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ షోయబుల్లా....

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

# ప్రాచీన చారిత్రక సాక్ష్యాల ఆత్మఘోష



అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహ వంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమై యున్న చరిత్ర కొంతవరకు వెలుగు లోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్ట మొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడంలో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెన వేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల



ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్ట లేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజా ప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజక వర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్దికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం అవిభక్త రాష్ట్రంలో తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్థాంతరంగా మళ్లించ బడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించ రాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరో వైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించు కోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్ప తనం.



- రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

## ప్రసాదం

## శుభోదయం-3




### ఏది ఐశ్వర్యం ?

"ఐశ్వర్యాభివృద్ధి రస్తు" అని దీవిస్తారు పెద్దలు. సిరి సంపదలు, యశస్సు, గౌరవం, రాజ్యం , ఆయువు, ఆరోగ్యం, ధైర్యం, స్థైర్యం , విద్య, వినయం, ఇల్లాలు, పిల్లలు వగైరా ఐశ్వర్యాలు ఉండాలని అనుకుంటారు . పొందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఈ ఐశ్వర్యాలను పొంద గలగటం వేల జన్మల సుకృతంగా భావిస్తారు .

### నిజమైన ఐశ్వర్యం ?

వేలవేల కోట్లు బ్యాంకు ఎకౌంటులలో మూలగడమా ఐశ్వర్యం ? వందల తరాలు జల్సాగా బ్రతక గలిగే ఆస్తి పాస్తులకు యజమాని కావడమా ఐశ్వర్యం ? ఖరీదైన కార్లు, ఆకాశాన్ని అంటే భవంతులు మన స్వంతం అవటమా? నౌకర్లు సేవకులు ఉండటమా ? ఉన్నతస్థాయి ఉద్యోగంతో అధికారం, హోదా, డాబూ, దర్పం ప్రదర్శించటమా? అమెరికా ఆస్ట్రేలియా, ఇంగ్లాండు వగైరా దేశాలలో కొడుకులు కూతుళ్ళు స్థిర పడి, ఫారిన్ సెటిల్డ్ అనిపించు కోవటమా? ఏది? ఏది నిజమైన ఐశ్వర్యం?

లోతుగా ఆలోచిస్తే, ఐశ్వర్యం అంటే ఏమిటో అర్థం అవుతుంది. రాళ్ళు తిని అరగించుకో గలగటం ఐశ్వర్యం . నిండైన ఆరోగ్యంతో మంచి ఆలోచనలతో మంచి దనానికి మారు పేరుగా ఉండటం ఐశ్వర్యం. ఏ రకమైన అప్పులు ఋణాలు లేకుండా నిశ్చింతగా ఉండగలగటమూ ఐశ్వర్యమే.

మన అవసరాలకు తగినంత ధనం సమకూరడమూ ఐశ్వర్యమే. తల్లి తండ్రులను ప్రతిరోజూ ప్రతి క్షణం చూసుకో గలగటం అసలు సిసలు ఐశ్వర్యం. ఆత్మీయత, అనురాగాలతో ఆనందంగా భార్యా భర్తలు యిద్దరూ జీవించటం ఐశ్వర్యం. జీవించ గలగటం నిజమైన ఐశ్వర్యం . తల్లి తండ్రుల మాటలను తూచా తప్పకుండా పాటించడం, వారిని కంటి రెప్పలా కాపాడు కోవటం , వారి ఆశీస్సులు పొంద గలగటం ఐశ్వర్యం. మన మాట వినే సంతానం కలిగి ఉండటం ఐశ్వర్యం . సంతానం సమాజంలో మంచిగా గుర్తింపు సంపాదించు కోవటమూ ఐశ్వర్యమే . శాంతితో ప్రశాంతతతో హాయిగా ఉండ గలగటమూ ఐశ్వర్యమే. కడుపు నిండా తినగలగటం , కంటి నిండా నిద్ర పోగలగటం ఐశ్వర్యమే. రాత్రి పడుకున్నాక మళ్ళీ ఆరోగ్యంగా లేవగలగటం ఐశ్వర్యమే.

శ్రీ శ్రీ అన్నట్టు " నిన్ను నిన్నుగా ప్రేమించుటకు , నీ కోసమే కన్నీరు నింపుకుని , నేనున్నానని నిండుగ పలికే తోడుండటం" ఐశ్వర్యం . స్వచ్ఛంగా, స్వచ్ఛందంగా, స్వార్థ రహితంగా మనల్ని ప్రేమించే మిత్రులు ఉండటమూ ఐశ్వర్యమే

పదిమంది చేత గౌరవింప బడటం , పది మందిలో గౌరవంగా బ్రతక గలగటం ఐశ్వర్యం. ఇతరులకు సహాయ సహకారాలు అందజేసే గుణం కలిగి ఉండటమూ ఐశ్వర్యమే . ఇచ్చుటలో ఉన్న హాయీ వేరెచ్చట లేదంటారు ఆరుద్ర. కాబట్టి ఇవ్వడం ఐశ్వర్యం. ఈయగలగటమూ ఐశ్వర్యమే .

సమాజ హితం కోరుకోవటం, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే నైజం కలిగి ఉండటం , ఐశ్వర్యాలన్నిటిలోను పెద్ద ఐశ్వర్యం. మనిషి మనీషిగా మారగలగటం ఐశ్వర్యం. మరణం తర్వాత కూడా బ్రతక గలగటం మహా ఐశ్వర్యం.

ఇలాంటి మహా ఐశ్వర్యాలు అన్నీ కలిగి ఉండటం ఐశ్వర్యాలకే ఐశ్వర్యం.



- రమాప్రసాద్ ఆదిభట్ల.
93480 06669

సూర్య బుడత

బాలల కథ

# దయార్ద్ర హృదయులు

రాము ఇంటి లోపల నుండి బయటకు వచ్చాడు . ఒక కోతి కుళాయిని తిప్పడానికి చాలా ప్రయత్నిస్తున్నది .రామును చూసి అది భయంతో దూరంగా వెళ్ళింది .రాముకు దాని భాష అర్థమై వెంటనే ఒక బక్కెట్ ను తీసుకొని వచ్చి కుళాయిని తిప్పి ఆ బక్కెట్ ను నింపి తాను లోపలికి వెళ్ళాడు .



ఆ కోతి దగ్గరకు వచ్చి బక్కెట్టులోని నీటిని త్రాగి వెళ్లిపోయింది. అది చూసిన అతని ప్రక్కింటావిడ " కోతికి నీళ్లు పెట్టడం ఏంట్రా ? దానికి అలవాటైతే అది ప్రతిరోజు మన ఇంట్లోకి వచ్చి ఏదో ఎత్తుకొని పోతుంది " అని అంది .అప్పుడు రాము "నీవు ఊరుకో వమ్మా! పాపం ఎంతో దప్పిక అయితే తప్ప ఆ కోతి కుళాయిని తిప్పదు. దానికి ఆకలైతే తప్ప అది లోపలికి వచ్చి తినే పదార్థాలను తస్కరించదు "అని అన్నాడు .

ఒకసారి రాము తన స్నేహితులతో కలిసి పిక్నిక్ కి వెళ్ళాడు . అక్కడ ఉన్న ప్రకృతి అందాలు చూస్తూ తన మిత్రుడైన గోపితో మిత్రులను వదలి చాలా దూరంగా వెళ్ళాడు. ఆ మండుటెండలో వారు చాలా దూరం నడచి నడిచి అలసిపోయారు. వారికి చాలా ఆకలిగా ఉంది. ఈ లోపుగా కోతుల గుంపు ఒకటి వారికి దగ్గరగా వచ్చింది. వెంటనే గోపి' అమ్మో' అంటూ పరుగు లంకించుకున్నాడు. రాము అతనిని వారించి భయపడవద్దని చెప్పాడు. అవి మనకు హాని చేయవని ధైర్యం చెప్పాడు.

వెంటనే ఈ వైపు నుండి వచ్చిన మరొక కోతి తన భాషలో వాటికి ఏమో చెప్పింది. ఆ కోతులు అన్నీ దూరంగా జరిగిపోయి దగ్గరగా ఉన్న ఒక మామిడి చెట్టు ఎక్కి కొన్ని పండ్లను తెచ్చి వారిద్దరి ముందు ఉంచాయి. తరువాత అవి దూరంగా వెళ్లాయి. రాము, గోపి చాలా ఆశ్చర్య పోయి ఆ పండ్లను కడుపారా తిని, దగ్గర్లోని బావిలో నీళ్లు త్రాగారు.

ఈ లోపుగా వారి కొరకై వెతుకుతూ వచ్చిన మిగతా మిత్రులు కూడా ఆ పండ్లను భుజించి" ఇవి ఎక్కడివి "అని ప్రశ్నించారు. రాము తాను ఒక కోతికి నీరు పెట్టిన సంగతి, ప్రతిఫలంగా అది మిగతా కోతులతో పండ్లు తెప్పించిన సంగతి విని వారు ఆశ్చర్యపోయారు. ప్రత్యుపకారం అంటే ఇదేనేమో అని వారు అనుకున్నారు .ఇవి ఎంత దయార్ద్ర హృదయం గలవి అని అనుకున్నారు.

పిల్లలూ! అందుకే జంతువులను ప్రేమగా చూస్తే అవి కూడా మనను ప్రేమగా చూస్తాయి.

**– సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య,ధర్మపురి.**
**9908554535.**



## దారిని కనుక్కోండి



## వేమన పద్యాలు




ఆపదైన వేళ నరసి బంధుల జూడు
భయమువేళ జూడు బంటుతనము
పేదవేళ జూడు పెండ్లాము గుణమును
విశ్వదాభిరామ వినురవేమ

ఆపదలో చిక్కుకున్నపుడు సహాయపడేవాడే బంధువు,
భయముతో ఉన్నపుడు ధైర్యం చెప్పేవాడే మిత్రుడు,
కటిక బీదరికంవో అయినా భర్తను ప్రేమించేదే బార్య

## చుక్కలు కలపండి






## రంగులు వేయండి



# దేవుడి భార్య



## సరికొత్త సీరియల్

(గతవారం తరువాయి)

'తన శరీర భాగాలలోకి కొద్ది కొద్దిగా దిగాడు.

'అయ్యా.. అయ్యా.. అయ్యా'

'కొద్దిసేపటి తర్వాత'

"ఒరేయ్ లంజాకొడక నేను నీ బిడ్డ లాంటి దాన్నిరా" అనింది. ఆ తర్వాత మూగపోయింది. ఈసరయ్య తన కామవాంఛను తీర్చుకున్నాడు.

'బీవి ఇంటికి రాగానే మెహతాజ్ ఏడ్చుకుంటూ తల్లి దగ్గరకు పరిగెత్తింది. అమ్మా! నీ మొగుడు ఇప్పుడు నాకు కూడా మొగుడు అయ్యాడు. ఈ పామును మన ఇంట్లోకి రానియ్యకు అంటే వినకపోతివి. ఇప్పుడు చూడు వీడు నా జీవితాన్ని నాశనం చేశాడు.'

'ఏందే? ఎక్కువ తక్కువ మాట్లాడతాండవు. ఈ గుడిసె మీ నాయన సొత్తు అనుకున్నావా? ఉంటే ఇంట్లో ఉండండి లేదంటే ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోండి. పోయి మీ దిక్కు ఉన్నచోట చెప్పుకోండి. ఇద్దరు పడుంటే సమయానికి ఇంత కూడు దొరుకుతుంది లేదంటే ఆకలికి చస్తారు. నన్ను ఎవరూ ఏమీ చేసుకోలేరని ఇద్దరి మీద ఎగిరి, బట్టలు వేసుకొని బయటకు వెళ్ళిపోయాడు.'

@@@

మహిళల జీవితాలు ఇంతేనా? మగవాడి కామదాహానికి బలైపోవాల్సిందేనా? చిన్నప్పుడు నాయన అమ్మను మాట్లాడే మాటలకు మా నాయనే ఎందుకు ఇలా ఉన్నాడు? అనిపించేది. ఆ తర్వాత చాలామంది అలానే ఉన్నారని తెలిసింది. పెళ్లి చేసుకోకూడదని నిర్ణయం చేసుకుంటే అమ్మ నా మాట వినకుండా పెళ్లి చేసింది. పెళ్ళైన మొదటిరోజు నుండే మస్తాన్ నరకం చూపించాడు. తాగి తాగి చితకబాదేవాడు, అనుమాన పడేవాడు, ఇంటికి పెద్ద దిక్కే బిడ్డల పెళ్లిళ్లు చేయకపోగా నాకు భారమైనాడు.

ఈసరయ్యకు నాపై కన్నుపడింది. మస్తాన్ ను నాకు దూరం చేసి నన్ను లొంగదీసుకున్నాడు. మగవాడి తోడు లేకుండా ఎలా బతకగలనని? ఈసరయ్య పంచనా చేరితి, వాడి దగ్గరైన సుఖంగా ఉండాలనుకున్నాను. అప్పటివరకు జెర్రిపోతు నీడలో ఉన్న నేను నాగుపాము పడగ కిందకు చేరాల్సి వచ్చింది. ఈ పాము కాకపోతే ఇంకో పాము కాటు వేస్తుంది. ఎన్ని పాముల నుండని నన్ను నేను కాపాడుకోవాలి? ఈ సమాజంలో స్త్రీలు బతికి బట్ట కట్టే రోజులు ఎప్పుడు వస్తాయి?.

'ఏం చేయాలి తల్లీ! ఈ నాగుపామును కాకపోతే ఇంకో నాగుపామును నమ్మాల్సిందే కదా! మన జీవితాలు అలా రాసిపెట్టి ఉన్నాయంటూ' మెహతాజ్ ని హత్తుకొని కుమిలి కుమిలి ఏడ్చింది.

మరుసటి రోజు ఈసరయ్య మళ్ళీ వచ్చాడు. ఇంటి గడప దాటి లోపలికి రానియ్యలేదు బీవి. లోపలికి అడుగు పెడితే తల తెగుతుందని భయపెట్టింది. ఊహించని పరిణామంతో ఈసరయ్యకు నోట్లో నుండి మాట రాలేదు. మోకాళ్ల వరకు ఎత్తి కట్టిన తెల్ల పంచెను కిందకు దించి వెళ్ళిపోయాడు.

ఆడది నన్ను బెదిరించింది. నాపై గొంతెత్తి మాట్లాడింది. ఇది ఇలాగే కొనసాగితే ఊళ్లో నాకు విలువ ఉండదు. గొంతును తొక్కాలి, నులమాలి, మాటను మట్టిలో పాతేయాలని పథకం పన్నాడు.

బీవి అడ్డు తొలిగితే మెహతాజ్ తన సొంతమౌతుంది. లేత పిందేను ఎన్ని రోజులైనా అనుభవించవచ్చు. నాటువైద్యం ఇచ్చే మల్లయ్య తాత దగ్గరకు ఈసరయ్య వెళ్ళాడు. బీవికి అంటు రోగం వచ్చింది, బతికి ఉండగానే పూడ్చిపెట్టాలి లేదంటే ఊరంతటికీ అంటురోగం సోకి చనిపోతారని భయపెట్టమని మల్లయ్య చేతిలో ఐదు వందలు ఉంచాడు.

మరుసటి రోజు రావిచెట్టు కింద మల్లయ్య తాత పంచాయితీ పెట్టాడు.

ముప్పై ఏళ్లుగా ఈ ఊరిలో ఎవరికి ఎలాంటి రోగం వచ్చినా నేనే మందు ఇస్తున్నా ను. నా మందులు బాగా పని చేస్తాయని ఊరంతా నమ్ముతారు. చాల మందికి ఉచితంగా కూడా వైద్యం ఇచ్చినాను. ఎందుకంటే నాకు ఊరం టే పిచ్చి, ప్రేమ, వ్యసనం. ఊరని చెప్పాడు కాని ఊరు కాదు డబ్బు అంటే ప్రేమ, డబ్బు కోసం ఏమైనా చేస్తాడు, డబ్బే సర్వస్వం. ఊరు పచ్చగా ఉం డాలనే నా తాపత్రయం. ఊరికి ఏమైనా అయితే నేను బతకలేను.

ఊరి కోసం, ఊరి ప్రజల కోసం ఒక విషయాన్ని పంచాయితీ దృష్టికి తీసుకువస్తున్నాను. వారంరోజుల క్రితం బీవి నా దగ్గరకు వైద్యానికి వచ్చింది. మందు ఇచ్చి పంపాను కాని బీవికి ఆ మందుతో నయంకాదని నాకు తెలుసు. అసలు ఆ జబ్బుకు మందే లేదు. వేలు ఖర్చు పెట్టినా బీవి బతకదు. బీవి మన మధ్యలో ఇలానే ఉంటే ఊరంతా వల్లకాడు అయ్యే ప్రమాదం ఉంది.

బీవీకి అంటు రోగం వచ్చింది. బీవి ఎక్కడైతే తిరుగుతుందో అక్కడంతా రోగం పాకుతుంది. మనందరినీ మింగేస్తుంది. బీవి పీల్చే గాలి పీలిస్తే మనం కూడా చచ్చిపోవాల్సిందే అనగానే బీవి చుట్టూ ఉన్న మనుషులు దూరంగా జరిగారు. బీవిని బతికి ఉండగానే మట్టిలో పూడ్చకపోతే ఊరంత శవాల దిబ్బ అవుతుంది. ఇక ఊరి పెద్దలే నిర్ణయం తీసుకోవాలి. ఊరిని కాపాడటానికి బీవిని అంటూ ఉండగానే

'మా అమ్మకు అంటువ్యాధి రాలేదు. ఇదంతా ఈసరయ్య నాటకం. నన్ను లొంగతీసుకోవాలని పన్నిన పన్నాగం. కన్నబిడ్డ లాంటి నన్ను లొంగదీసు కున్నాడు. మా అమ్మ దానికి అడ్డు చెప్పిందని నాటకం ఆడిస్తున్నాడు. అయ్యా! నాకుండేది మా అమ్మ ఒక్కటే, కావాలంటే ఊరు వదిలి వెళ్లిపోతాము. మా బతుకులు మమ్మల్ని బతకనియ్యండని మట్టిలో పడి దొర్లి దొర్లి ఏడ్చింది.'

ఊరి పెద్ద లేచి ఈసరయ్య ఎలాంటి వాడో మాకు తెలుసు. నిన్ను కన్నబిడ్డలా చూసుకున్నాడు. అలాంటి వాడిపై నువ్వు నిందలు ఎలా వేయగలిగావు? ఊరి బాగు కోసం, ఊరు పచ్చగా ఉండటం కోసం మల్లయ్య తాత చెప్పినట్టు బీవిని ఊరి ప్రజల సమక్షంలో పూడ్చడానికి నిర్ణయం తీసుకున్నాను. మెహతాజ్ బాగోగులు ఈసరయ్య గారు చూసుకుంటారని ప్రకటించాడు.

బీవి కాళ్లు, చేతులు కట్టేసి, ముఖానికి గుడ్డ చుట్టి ఎద్దుల బండిలో యాపాకు మండలు వేసి దానిపై బీవిని పడుకోబెట్టి ఊరు బయటకు తీసుకెళ్లారు. ఊరు ఊరంతా చూస్తుండగా బీవిని బతికి ఉండగానే గుంత తీసి పూడ్చిపెట్టారు. మొదట ఈసరయ్య రెండు దోసిళ్ళతో మట్టిని తీసుకొని గుంతలో ఉన్న బీవి ముఖంపై చల్లాడు. ఆ తర్వాత మెహతాజ్‌తో బలవంతంగా మట్టిని వేపించారు. ఆ తర్వాత అందరూ మట్టిని వేసి బతికి ఉండగానే బీవిని చంపేశారు. ఇది ఈసరయ్య చేసిన హత్య కాదు. వ్యవస్థ చేసిన హత్య, మూర ప్రజలు చేసిన హత్య.

బాగోగులు చూసే సాకుతో మెహతాజ్ ను ఇంటికి తీసుకెళ్లాడు. ప్రతి రోజు బలవంతం చేశాడు. కన్నబిడ్డ లాంటి మెహతాజ్ పై పశువాంఛ తీర్చుకున్నాడు. పారిపోవాలని, చనిపోవాలని, తిరగబడాలని చూసింది. ఈసరయ్య పెద్దరికం, డబ్బు, అధికారం, మగ శక్తి, ప్రజల మూఢనమ్మకాలు, మూరత్వాలు ఉన్నం తవరకు ఈసరయ్యను ఎవరూ ఏమి చేసుకోలేరు?.

దేవుడనే అసత్యం, దేవుడనే భ్రమ, దేవుడనే కట్టు కథ ఉన్నంత వరకు ఈసర య్య లాంటి వాళ్లు పుట్టుకొస్తూనే ఉంటారు. ఈసరయ్య బలం ప్రజల మూఢ నమ్మకాలు, అసమర్థత, అవివేకం, ధైర్యం లేకపోవడం, ప్రశ్నించలేకపోవడమే. మెహతాజ్ అన్ని ప్రయత్నాలు చేసింది. చివరకు ఈసరయ్యను చంపాలని కూడా చూసింది. తన చేత కాలేదు. ఈసరయ్య పెట్టె హింస భరించలేక పోయింది. ఈసరయ్యతో పాటు తీర్పు ఇచ్చిన ఊరి పెద్దలు కూడా మెహతాజ్ ని అనుభవించారు.

ఆ బాధను, హింసను తట్టుకోలేకపోయింది. పదే పదే తోడేళ్లు తన మీద పడి రక్కుతుంటే గొంగేలు పెట్టి ఏడ్చింది. ఒళ్లంతా గాయాలు ఎక్కడపడితే అక్కడ కొరుకుతున్నారు, బీడీలతో కాలుస్తున్నారు, మర్మాంగంలో ఏవి పడితే అవి దూరుస్తున్నారు. బాధ, హింస, యాతన దాని కంటే చనిపోవడమే మేలను కుంది. కనీసం గాయాలకు మందు కూడా ఇప్పించడం లేదు. ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని చనిపోయింది.

తల్లి దూరమైన బాధను తట్టుకోలేక చనిపోయిందని ఈసరయ్య చెప్పుకొచ్చాడు. మెహతాజ్ ని కూడా తల్లిని పూడ్చిపెట్టిన దగ్గరే పూడ్చిపెట్టారు.

'మరుసటి రోజు ఈసరయ్య, ఊరి పెద్ద, పూజారి, మరో ఇద్దరు సమావేశం అయ్యారు. ఇలా అయితే కుదరదు. మనకు లేత పడుచు పిల్లలు కావాలంటే ఏదో ఒక ఉపాయం ఆలోచించాలి. ఎన్ని రోజులని ఇలా సర్దుకుంటాము? అమ్మాయిలు పెద్ద మనిషి అయితానే వాళ్ల ఇష్టంతో మన పక్కలో పండాలి. దాని కోసం ఏదైనా ఆలోచన ఉంటే చెప్పండి పూజారి గారు' ఈసరయ్య వెకిలిగా నవ్వుతూ అడిగాడు.

'అయ్యా! ప్రజలు దేవుడిని గుడ్డిగా నమ్ముతారు, దేవుడే మనకు కొండంత అండ. మన ఊరిలో ఉన్న ఎల్లమ్మ తల్లి ఏది చెప్పినా వెనకాడకుండా చేస్తారు. నేను చెప్పే ఈ పనిని ఎల్లమ్మ చేత చెప్పిస్తే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.'

'ఏంటో చెప్పండి పూజారి గారు? ఎంత ఖర్చైనా ఫర్వాలేదు' చేద్దామన్నాడు ఈసరయ్య.

'ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు జరపండి. ఉత్సవంలో మన ఎల్లక్క పూనకం వచ్చినట్టు నట్టిస్తుంది. ఊరు నాశనం కాబోతోందని, ఊరికి అరిష్టం పట్ట బో తోందని, రాబోయే రోజుల్లో ఊరు వల్లకాడు అవుతుందని చెపుతుంది. అమ్మ వారికి ఆగ్రహం వచ్చిందని, అమ్మవారు తలుచుకుంటే మనల్ని చంపుతుందని ఊరి ప్రజలను నమ్మిస్తుంది. దానికి పరిష్కారంగా ఊరిలో ఉన్న కన్యపిల్లను అమ్మవారికి ఇచ్చి పెళ్లి చేయాలని, అమ్మవారి ఉత్సవాల్లో నాట్యం చేస్తూ బతకాలని, అమ్మవారిని పెళ్లి చేసుకున్న తర్వాత ఆ అమ్మాయి పెళ్లి చేసుకోకూడదు. పెళ్లి అయిన రాత్రికి ఊరి పెద్దతో పొందు సలపాలి. ఆ తర్వాత ఊరిలో ఉన్న ప్రతి మగవాడి పక్కలో పండాలి.

- ✓ మంగళ, శుక్ర వారాల్లో ఉపవాసం చేయాలి.
- ✓ ఆ రెండు రోజుల ఐదు ఇళ్లల్లో యాచించాలి.
- ✓ ఎవరేమన్నా ఎదురు చెప్పకూడదు.
- ✓ దేవతను పూజించిన తర్వాతనే భోజనం చేయాలి.
- ✓ అబద్ధం ఆడరాదు.
- ✓ నీడ లేనివారికి నీడ కల్పించాలి.
- ✓ ఆవులు మొదలైన జంతువులను కరుణతో చూడాలి.
- ✓ ఊరిలో ఏ మగాడు తన ఇంటికి వెళ్ళినా సుఖపరచాలి
- ✓ ఊరిలో ఎవరికైనా ఇద్దరు ఆడపిల్లలు పుడితే అందులో ఒకరిని అమ్మవారికిచ్చి పెళ్లి చేయాలి.
- ✓ అలా కాకుండా ఎవరైనా సరే మొక్కుగా కూడా వాళ్ల బిడ్డలను అమ్మవారికిచ్చి పెళ్లి చేయవచ్చు.

అని చెప్పాడు.'

'ఏం బుర్ర పూజారయ్య నీది, నువ్వు చెప్పినట్టే చేద్దాం. అమ్మవారి ఉత్సవాలకు కావల్సినంత డబ్బు తీసుకో, నువ్వు వేసిన పథకం మాత్రం పకడ్బందీగా జరగాలి, ఎవరికీ ఎటువంటి అనుమానం రాకూడదన్నాడు ఈసరయ్య.'

'లేదయ్యా! అనుమానం వచ్చే ప్రసక్తే లేదు. ప్రజలు పిచ్చి సన్యాసులు. వాళ్లకు సవాలక్ష బాధలు ఉంటాయి. అన్ని బాధలకు అమ్మవారే కారణం అని నమ్మించే పూచి నాది. ఏదైనా ఉంటే ఎల్లమ్మ దేవతపై నెట్టేస్తే సరిపోతుంది.' ఎల్లమ్మ దేవతకు మాటలు రావు, కనపడదు, ఎవరూ ఆమెతో మాట్లాడలేరు అదే పూజారి ధైర్యం, నమ్మకం.

లిలిలి

ఎల్లమ్మ తల్లి జాతర జరగబోయే తేదీలను దండోరా వేసి చెప్పినారు. అది ఆడజాతిని నాశనం చేసే దండోరా, మహిళా లోకాన్ని విచ్ఛిన్నం చేసే దండోరా, మహిళలను బానిసలుగా మార్చిన దండోరా, శృంగార వస్తువులుగా చేసి ఆడుకున్న దండోరా.

మూడు రోజుల పాటు జాతర అంగరంగవైభవంగా జరుగుతుంది. జాతర చివరి రోజు అమ్మవారి రథం లాగుతారు. రథం లాగే ముందు ఎల్లక్క అమ్మవారు ఒంట్లోకి వచ్చినట్టు పూనకంతో ఊగినట్టు నటించాలి. స్త్రీలను శారీరకంగా హింసించడానికి స్త్రీలనే ఉపయోగించారు. స్త్రీ దేవతను వాడుకున్నారు. స్త్రీలకు స్త్రీలే శత్రువులు అనడం ఇదేనేమో!.

పొలం పనులు ఎలా జరుగుతున్నాయో చూడటానికి వెళ్ళినప్పుడు కిట్టిగాడి మూడవ కూతురు నడిపమ్మను చూశాడు ఈసరయ్య. ఎలాగైనా దీన్ని అనుభవించాలి. మూడు రాత్రులు ముచ్చటగా గడపాలి, లేత ఆడదాన్ని అనుభవించి ఎన్ని రోజులైందో! బలవంతంగా కాదు తనకు తాను ఒప్పుకొని నా దగ్గర పండాలి. నడిపమ్మ గురించి పూజారికి చెప్పాడు.

రెండు రోజుల పాటు జాతర వైభవంగా జరిగింది. రెండవ రోజు రాత్రికి రికార్డింగ్ డాన్స్ కూడా పెట్టించాడు ఈసరయ్య. రాత్రికి మగవాళ్ల కోసం ప్రత్యేకంగా ఉత్తబిత్తల రికార్డింగ్ డాన్స్ కూడా ఏర్పాటు చేయించాడు. పాత బంగ్లాలో బట్టలు లేకుండా డాన్స్ వేశారు. ఊరి మగవాళ్లంతా ఈసరయ్యను తెగా పొగిడినారు. మా కోసం ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ పెట్టించారు, మందు పోయించారని కిట్టిగాడు ఈసరయ్య కాళ్ల మీద పడ్డాడు.

'మీరంతా నా వాళ్లు, మీరు బాగుంటేనే కదా! నేను బాగుండేది. మీ ఆనందమే నా ఆనందం, మీ బాధలు నా బాధలు కావా? ఊరు బాగుంటేనే కదా! నేను బాగుండేది. నాకంటూ ఎవరు ఉండారు? ఈ ఊరు తప్ప!' ఈసరయ్య నటించాడు.

రికార్డింగ్ డాన్స్ లో ఆడవాళ్లు బట్టలు లేకుండా ఎగిరినారు. ఎగురుతున్న ఆడవాళ్ల వక్షోజాలను కొందరు పట్టుకున్నారు, కొందరు వీపు మీద చరిచారు, కొందరు తొడల మధ్య బరికారు, కొందరు శరీరం మీద ఉమ్మారు, కొందరు వీర్యాన్ని కార్చారు.

ఎగిరే స్త్రీలను ఎవరూ తల్లిగా, అక్కగా, చెల్లిగా, కనీసం ఆడదానిగా కూడా చూడలేదు. శృంగార వస్తువుగా, లంజలుగా, వేశ్యలుగా, వారికంటూ ఎలాంటి గౌరవం లేనట్లుగా, వాళ్లపై ఏమైనా చేసే హక్కులు తమకు ఉన్నట్లుగా ప్రవర్తించడం పురుష జాతికే అవమానకరం.

మరుసటి రోజు అమ్మవారి ఊరేగింపు.

మరికొద్దిసేపట్లో ఊరేగింపు మొదలౌతుందనంగా ఎల్లక్క పూనకంతో ఊగింది, పళ్ళు కొరికింది, గట్టి గట్టిగా అరిచింది. నాశనం, వినాశనం, అరిష్టం, ఊరంతా వల్లకాడు కాబోతోంది. మిమ్మల్ని ఎవరూ కాపాడలేరు. ఊరు ఊరంతా శవాల దిబ్బ, కరువు, వానలు పడవు, ఎండ కాల్చేస్తుంది, భూమి కుంగిపోతుంది, ఆకాశం విరిగి పడుతుంది.

రచన : జానీ తక్కెడసిల
7259511956



# మీ వంటకు ఈ నూనె వాడితే.. గట్ ఆరోగ్యంగా ఉంటుంది..!

**గట్ హెల్త్ పైనే మన పూర్తి శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. గట్ అనేది.. నోరు, అన్నకుహరం, గ్రసని, ఆహార వాహిక, జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగు, పురీష నాళం, పాయువు వరకు ఉంటుంది. మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టివేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. మన పొట్టలో జీర్ణక్రియను సాఫీగా పూర్తి చేయడంతోపాటు రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే.. లక్షలాది మంచి బ్యాక్టీరియాలు ఉంటాయి. అవువంటి గట్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మన గట్ ఆరోగ్యానికి మేలు చేసే.. నూనెలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.**

### చియా గింజల నూనె..



చియా గింజల్లో ఒమేగా-3, ఒమేగా - 6 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఈ ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణక్రియ శ్రేయస్సుకు తోడ్పడతాయి. చియా గింజల్లో ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. ఇది పేగు కదలికలను కూడా ప్రోత్సహిస్తుంది. చియా గింజల నూనె మీ గట్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. మీ సలాడ్స్‌లో చియా సీడ్ ఆయిల్ వేసుకుని తీసుకోండి. వంటకు ఈ నూనె వాడితే.. గుండెకు మంచిది..!

### పొద్దుతిరుగుడు నూనె..



పొద్దుతిరుగుడు నూనె ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. సన్‌ఫ్లవర్ సీడ్ ఆయిల్‌లో విటమిన్ ఇ, ఒమేగా - 6 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి గట్‌ను కాపాడతాయి, మీ జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. సన్‌ఫ్లవర్ సీడ్ ఆయిల్‌లో ఫైటోస్టెరాల్స్, లినోలెయిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గించడానికి తోడ్పడతాయి.

### అవిసె గింజల నూనె..



అవిసె గింజల నూనె ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ (%ూాూా%) అద్భుతమైన మూలం. అవిసె గింజల నూనె గట్ - ఫ్రెండ్లీ ఆయిల్. ఈ నూనెలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి, ఇది జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. సాధారణ పేగు కదలికను, వాపును తగ్గిస్తుంది. ఈ నూనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఆరోగ్యకరమైన సమతుల్య గట్ వాతావరణానికి తోడ్పడతాయి. మాయో క్లినిక్ ప్రకారం.. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గించడానికి.. అవిసె గింజల నూనె సహాయపడుతుంది.

### గుమ్మడి గింజల నూనె..

గుమ్మడి గింజల నూనెలో యాంటీ ఆక్సిడెంట్ ప్రొఫైల్ ఉన్న గట్ ఫ్రెండ్లీ ఆప్షన్. గుమ్మడి గింజల నూనెలో విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్



సమృద్ధిగా ఉంటాయి. ఇవి మీ పేగులను ఆక్సీకరణ ఒత్తిడి నష్టం నుంచి రక్షిస్తుంది. గుమ్మడి గింజల నూనెలో కరిగే ఫైబర్, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ, పేగు కదలికలో ఫైబర్ కీలక పాత్రపోషిస్తుంది. మీ సలాడ్స్‌లో గుమ్మడి గింజల నూనె యాడ్ చేసుకుని తీసుకోవచ్చు.

### నువ్వుల నూనె..



నువ్వుల నూనె గట్ ఆరోగ్యానికి అద్భుతమైన ఆప్షన్. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు నిండి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడానికి తోడ్పడతాయి. నువ్వుల నూనెలో ఒమేగా-3, ఒమేగా-6, ఒమేగా-9 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. నువ్వుల గింజల నూనెలో లిగ్నాన్స్ ఉన్నాయి. ఇది మంచి గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

# ఇలా అయితే బరువు తగ్గడం ఖాయం..




బరువు తగ్గాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. ఇందులో ముఖ్యంగా న్యూట్రిషనిస్ట్ ఇచ్చే కొన్ని టిప్స్ గురించి తెలుసుకుని వాటిని ట్రిక్ట్‌గా ఫాలో అయితే బరువు ఈజీగా తగ్గుతారు. అందుకోసం న్యూట్రిషనిస్ట్ రుజుతా ఫుడ్ ఎలా తీసుకోవాలి. ఎలాంటి రొటీన్‌ని ఫాలో అవ్వాలో చెబుతున్నారు. మరి వాటి గురించి మీరు కూడా తెలుసుకోండి.

సీజనల్ ఫుడ్స్..
ప్రతి సీజన్‌లోనూ ఆ సీజన్‌కి తగ్గ కూరగాయలు, వెజిటేబుల్స్ దొరుకుతాయి. అలాంటప్పుడు వాటిని తీసుకోవడం చాలా ముఖ్యం. అప్పుడే పోషకాహారం తీసుకున్నట్లు. దీని వల్ల మీకు అన్ని పోషకాలు అందుతాయి. సీజన్‌లో దొరికే పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. దీని వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది.

నెయ్యి..
బరువు తగ్గించడంలో హెల్తీ ఫ్యాట్స్ ఉన్న నెయ్యి చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో బాడీకి అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్, కొవ్వులో కరిగే విటమిన్స్ ఉన్నాయి. అందుకే, కొద్ది మొత్తంలో నెయ్యి యాడ్ చేయండి. నెయ్యి తీసుకుంటే కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీంతో ఎక్కువగా తినం. బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది.

స్కిప్ చేయొద్దు..
బరువు తగ్గాలంటే కొంతమంది ఫుడ్‌ని తినడం మానేస్తారు. ఇది అస్సలు మంచిది కాదని న్యూట్రిషనిస్ట్ చెబుతున్నారు. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు ఉంటాయి. దీంతో ఎక్కువగా తర్వాత ఫుడ్ ఎక్కువగా తినాలనే కోరిక పుడుతుంది. కాబట్టి, బ్రేక్‌ఫాస్ట్, రాత్రి డిన్నర్‌లను కచ్చితంగా ఫాలో అవ్వాలని.. ఇందులో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, హెల్తీ ఫ్యాట్స్ ఉండాలని న్యూట్రిషనిస్ట్ చెబుతున్నారు.

నమిలి తినాలి..
ఫుడ్‌ని హడావుడిగా తింటే దానిని మీరు ఆస్వాదించలేరు. పోషకాలు కూడా అందవు. కాబట్టి, తినేటప్పుడు ఇతర ఏ పనులు పెట్టుకోకుండా ఫుడ్‌ని ఆస్వాదిస్తూ నములుతూ తినండి. దీని వల్ల మీరు ఎంత తిన్నారో తెలుస్తుంది. కడుపు నిండిన ఫీలింగ్ అందుతుంది.

స్ట్రెంథ్ ట్రెయినింగ్..
అదే విధంగా, రోజుకి కొంత ఎక్సర్‌సైజ్ చేయడం చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా స్ట్రెంథ్ ట్రెయినింగ్ వంటి ఎక్సర్‌సైజెస్ చేయాలి. దీని వల్ల ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. జీవక్రియ పెరుగుతుంది. బరువు కూడా తగ్గుతుంది. హెల్తీ, ఫిట్‌గా ఉంటారు.



# భారతీయ ఆధునిక వైజ్ఞానిక శాస్త్ర సప్తర్షులు

**నాటి పాతరాతియుగం నుంచి నేటి ఆధునిక సైబర్ డిజిటల్ యుగం వరకు విశ్వమానవాళి నాగరికత వికాసానికి, ప్రగతి పరుగులిడడానికి వైజ్ఞానిక సాంకేతిక శాస్త్రాలు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. వైజ్ఞానిక శాస్త్ర ప్రక్రియలు, సూత్రాలు, సిద్ధాంతాల పునాదుల మీద సాంకేతికశాస్త్రం మానవాళి జీవనశైలి సరళీకరణ సమూల మార్పులకు దోహదపడుతున్నది. వైజ్ఞానికశాస్త్రంలో అత్యున్నత ప్రతిభను కనబర్చిన భారతీయ శాస్త్రవేత్తలకు శాంతి స్వరూప్ భట్నాగర్, ఇండియన్ సైన్స్ అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు లాంటి పురస్కారాలను ప్రదానం చేస్తూ ప్రోత్సహించడం ముదావహం. భారతీయ వైజ్ఞానికశాస్త్ర వికాసానికి తమ జీవితాలను అర్పించిన ఏడుగురు శాస్త్రవేత్తలను 'భారతీయ వైజ్ఞానికశాస్త్ర సప్తర్షులు'గా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

**1. భారతీయ రసాయనశాస్త్ర పితామహుడు సర్ ప్రపుల్ల చంద్రరాయ్:**

భారతీయ రసాయనశాస్త్ర పితామహుడి'గా పేరుగాంచిన ప్రపుల్ల చంద్రరాయ్ లేదా పి. సి. రాయ్ బెంగాల్‌కు చెందిన కెమిస్ట్, విద్యావేత్త, పారిశ్రామికవేత్త, అధ్యాపకుడు, దాతృత్వశీలిగా గుర్తింపు పొందారు. దేశంలోనే ప్రప్రథమంగా అత్యాధునిక రసాయనశాస్త్ర పరిశోధనాలయాన్ని ఏర్పాటు చేసిన ఘనత సి.పి.రాయ్‌కు మాత్రమే చెందుతుంది. కలకత్తా విశ్వవిద్యాలయంలో బి.ఏ. , ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీలో బి.యస్‌సి. పూర్తి చేశారు. రసాయనశాస్త్రం, చరిత్ర, మూలకరసాయనశాస్త్రం, కర్బన రసాయనశాస్త్రం లాంటి రంగాల్లో విలువైన పరిశోధనలు చేసిన పి.సి.రాయ్ శిష్యులుగా సత్యేంద్ర నాథ్, మేఘనాథ్ సాహా, జ్ఞానేంద్రనాథ్ ముఖర్జీ, జ్ఞాన చంద్ర ఘోష్ లాంటి అనేకులు



భారతీయ వైజ్ఞానికశాస్త్రాన్ని సుసంపన్నం చేయడంలో సఫలీకృతం అయ్యారు. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రి పురస్కారం అందుకున్న పి.సి.రాయ్ దూరదృష్టితో తన స్వంత ధనాన్ని వెచ్చించి దేశంలోనే తొలి ఆధునిక ఫార్మా కంపెనీ/ప్రయోగ శాలను 'బెంగాల్ కెమికల్స్ అండ్ ఫార్మస్యూటికల్స్'ను స్థాపించారు. ప్రముఖ రసాయనం మెర్క్యురస్ నైట్రేట్‌ను కనుగొన్న రాయ్ గారు నైట్రేట్స్, హైపోనైట్రేట్స్, సల్ఫర్ యుగ్మలవణాలు, ఫ్లోరినేషన్ లాంటి పలు రసాయన అంశాల్లో విశేష పరిశోధనలు చేశారు. తన 82వ ఏట 16 జూన్ 1944న తుది శ్వాస విడిచిన పి.సి.రాయ్ చూపిన రసాయనశాస్త్ర పరిశోధనల బాట భరతజాతికే కాకుండా అంతర్జాతీయ సమాజానికి దారి దీపం అవుతున్నందుకు ప్రతి భారతీయుడు గర్వపడాలి.

**(మిగతా 8వ పేజీలో)**

(7వ పేజీతరువాయి)

## 2. రేడియో సైన్స్ పితామహుడు జగదీశ్ చంద్రబోస్:



ప్రముఖ భారతీయ జీవశాస్త్ర, భౌతికశాస్త్ర, వృక్షశాస్త్ర పరిశోధకులుగా విశేష ఖ్యాతిని ఆర్జించిన జగదీశ్ చంద్రబోస్ రేడియో, మైక్రోవేవ్ ఆప్టిక్స్ అంశాలతో పాటు సైన్స్ ఫిక్షన్ రచయితగా ఖ్యాతి గడించి 'రేడియో సైన్స్ పితామహుడి'గా అభివర్ణిం పబడ్డారు. 'క్రిస్కోగ్రాఫ్' కనుగొన్న బోస్ పేరును చంద్ర మండల బిలానికి పెట్టడం ద్వారా అంర్జాతీయ వైజ్ఞానిక శాస్త్ర సమాజం ఆయన విశేష కృషిని గుర్తించినట్లు అయ్యింది. 'బోస్ ఇనిస్టిట్యూట్'ను స్థాపించిన బెంగాలీ అయిన చంద్రబోస్ కలకత్తా, కేంబ్రిడ్జ్, లండన్‌లలో బి.ఏ., బి యస్‌సి, డి యస్‌సి పట్టాలు పొందారు. నోబెల్ బహుమతి గ్రహీత 'రాలీ'ని గురువుగా భావించిన జగదీశ్ చంద్రబోస్ శిష్యులుగా సత్యేంద్రనాథ్ బోస్, మోఘనాధ్ సాహ, దేవేంద్ర మోహన్ బోస్ లాంటి వారు ఎందరో ఉన్నారు. వృక్షాలు వేడి, చలి, కాంతి, శబ్దం, సంతోషం, బాధలకు చలిస్తాయని రుజువు చేస్తూ, వాటికి ప్రాణం/భావోద్వేగాలు ఉంటాయని రుజువు చేసిన ఘనతను దక్కించుతున్నారు. ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ, కంపానియన్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎఫైర్స్, స్టార్ ఆఫ్ ఇండియా, నైట్‌హుడ్ లాంటి పలు అంతర్జాతీయ పురస్కారాలను పొంది భారతీయ వైజ్ఞానికశాస్త్రానికి ఎనలేని సేవలు అందించారు.

## 3. బాల గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్:



ప్రపంచమే మెచ్చిన గణితశాస్త్ర బాల మేధావిగా తన ప్రతిభను ఆవిష్కరించిన శ్రీనివాస రామానుజన్ విశేష మేధో సంపత్తికి అంతర్జాతీయ గణితశాస్త్ర సమాజం ఆశ్చర్యపడడం హర్షదాయకం. గణితశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించనప్పటికీ గణిత విశ్లేషణలు, సంఖ్యా సిద్ధాంతాలు, అనంత శ్రేణులు, భిన్నాలు లాంటి పలు అంశాల్లో అనేక సూత్రాలను ప్రతిపాదించి అబ్బురపరిచారు. కళాశాలలో చేరి గణితశాస్త్రాన్ని అవపోసన పట్టి ఇతర సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో రామానుజన్ డిగ్రీ పట్టా పొందలేక పోయారు. శ్రీనివాసన్ ప్రతిభను గుర్తించిన కేంబ్రిడ్జ్ ట్రినిటీ కాలేజ్ యాజమాన్యం వారికి పట్టాను అందజేశారు. యూకె కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన గణితశాస్త్ర పరిశోధకులు జి. హెచ్. హార్డీ నేతృత్వంలో పలు గణితశాస్త్ర సూత్రాలు/సిద్ధాంతాలు ప్రతిపాదించారు. లండన్ రాయల్ సొసైటీ సభ్యత్వం పొందిన రామానుజన్ అనారోగ్యంతో ఇండియాకు తిరిగి వచ్చి 32వ ఏటనే తుది శ్వాస విడిచారు.

## 4. పద్మవిభూషన్ సత్యేంద్రనాథ్ బోస్:



భారతీయ గణిత, భౌతికశాస్త్ర రంగాల్లో నిపుణుడైన సత్యేంద్రనాథ్ బోస్ కృషి చేసిన అంశాల్లో థియరిటికల్ ఫిజిక్స్, క్వాంటం మెకానిక్స్ ఉన్నాయి. ఐన్‌స్టీన్‌తో కలిసి 'బోస్ ఐన్‌స్టీన్ స్టాటిస్టిక్స్' ప్రతిపాదనలు చేసి 'బోస్ ఐన్‌స్టీన్ కండెన్సేట్' సిద్ధాంత రూపకర్తలుగా వైజ్ఞానికశాస్త్రంలో చిరస్థాయిగా సుస్థిర స్థానం ఏర్పరుచుకున్నారు. పద్మ విభూషన్ అవార్డు, ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ సభ్యత్వం పొంది, రాజ్యసభ సభ్యుడిగా (1952-60) సేవలు అందించారు. సత్యేంద్రనాథ్ బోస్ ఆవిష్కరణల్లో బోస్ గ్యాస్, బోసాన్, ఐడియల్ బోస్, ఫోటాన్ గ్యాస్, ఈక్వేషన్ ఆఫ్ స్టేట్, బోస్ ఐన్‌స్టీన్ కొర్రిలేషన్, బోస్ ఐన్‌స్టీన్ డిస్ట్రిబ్యూషన్ లాంటివి అనేకం ప్రపంచ వైజ్ఞానికశాస్త్రంలోచోటు దక్కించుతున్నాయి. న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన వ్యాసంలో బోస్‌ను 'ఫాదర్ ఆఫ్ గాడ్ పార్టికిల్'గా అభివర్ణింపబడ్డారు. 20వ శతాబ్దపు ప్రఖ్యాత 10 ఆవిష్కరణల్లో బోస్ ప్రతిపాదనలు కూడా ఉండడం భారతీయులకు గర్వకారణం.

## 5. పద్మభూషన్ అసిమా చటర్జీ:



భారతీయ కర్బన రసాయనశాస్త్ర శాస్త్రజ్ఞులల్లో కలకత్తాకు చెందిన ఆసిమా చటర్జీ ముందు వరుసలో నిలుస్తారు. ఆర్గానిక్ కెమిస్ట్రీలో భాగాలైన ఫైటో కెమిస్ట్రీ, ఆల్కలాయిడ్స్, ఔషధ మొక్కలు, ఆంటీ ఎలెప్టిక్, ఆంటీ మలేరియల్ ఔషధ రంగాల్లో విస్తృత పరిశోధనా సేవలు అందించిన ఆసిమా చటర్జీ భారత తొలి డాక్టరేట్ పొందిన మహిళగా చరిత్ర సృష్టించారు. ఆమె అపూర్వ పరిశోధనలకు పులకించి శాంతి స్వరూప్ భట్నాగర్, పద్మభూషన్, సి వి రామన్ అవార్డు, యస్ యస్ భట్నాగర్, భువన మోహన్ దాస్ మెడల్, అశుతోష్ ముఖర్జీ మెడల్, శిశిర్ కుమార్ పురస్కారం లాంటి పలు అవార్డులు వరించాయి. రాజ్యసభ సభ్యురాలిగా (1982-90) ఆసిమా సేవలు అందించారు. భారత వైద్యసంబంధ మొక్కల గురించి ఒక పుస్తకం కూడా రాసిన ఆసిమా చటర్జీ తన జీవిత కాలంలో 240కి పైగా పరిశోధనా పత్రాలను వెలువరించారు.

## 6. పద్మశ్రీ ఈ. కె. జానకి అమ్మాళ్:



ప్రఖ్యాత భారతీయ వృక్షశాస్త్ర పరిశోధకురాలైన ఇదవలక్ కక్కడ్ జానకీ అమ్మాళ్ మద్రాస్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి మిచిగాన్ యూనివర్సిటీలో పిహెచ్‌డి పట్టాను, గౌరవ డి యస్‌సి డాక్టరేట్ పురస్కారాన్ని కూడా పొందారు. తొలి డాక్టరేట్ పొందిన భారతీయ మహిళగా జానకి రికార్డు సృష్టించారు. సి. డి. డార్లింగ్‌టన్‌తో కలిసి 'క్రోమోసోమ్ అట్లాస్ ఆఫ్ కల్టివేటెడ్ ప్లాంట్స్' అనే పేరుతో ప్రఖ్యాత పుస్తకం రాసారు. భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ (1977) పురస్కారాన్ని పొందారు. జానకి సేవలను గుర్తించి ఆమె పేరున జీవ వర్గీకరణ లేదా టాగ్జానమీ రంగంలో 'ఈ. కె. జానకి అమ్మాల్ జాతీయ అవార్డు'ను కూడా ప్రదానం చేస్తున్నారు. ఆమె కృషికి మెచ్చిన అంతర్జాతీయ రాయల్ హార్టికల్చర్ సొసైటీ ఒక మొక్కకు 'మగ్నోలియా కోబస్ జానకి అమ్మాళ్' పేరును ఖరారు చేశారు. భారతదేశానికి చెందిన రెండు నూతన గులాబీ జాతులకు జానకీ అమ్మాళ్ నామాన్ని నిర్ధారించారు.

## 7. ప్రఖ్యాత తొలి భారతీయ ఆంత్రపాలజిస్ట్ ఐరావతీ కార్వే:



మానవశాస్త్రం లేదా ఆంత్రపాలజీ, సామాజికశాస్త్రం లేదా సోషియాలజీ అంశాల్లో మేధావి, విద్యాధికురాలు, పరిశోధకురాలు, రచయితగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్న ఐరావతీ కార్వే పూనే ఫర్గూసన్ కళాశాల, బాంబే యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. అధ్యాపకురాలిగా బాంబే మహిళా విశ్వవిద్యాలయం, దక్కన్ కళాశాలలో సేవలు అందించారు. సామాజిక, మానవశాస్త్రాల్లో ప్రఖ్యాత రచనలు (ఇంగ్లీష్, మరాఠీ భాషల్లో) అనేకం చేసిన తొలి భారతీయ ఆంత్రపాలజిస్ట్‌గా ఖ్యాతిని గడించారు. మరాఠీ సాహిత్య అకాడమీ అవార్డు పొందిన ప్రథమ మహిళ కూడా ఐరావతీ కార్వే నిలవడం విశేషంగా పేర్కొంటారు. ఆంత్రపాలజీ పరిశోధనలను గుర్తించిన బెర్లిన్ యూనివర్సిటీ ఐరావతీ కార్వేకు గౌరవ డి. ఫిల్ డిగ్రీ ప్రదానం చేశారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# ఆధునిక భారతపు అద్భుత దేవాలయం.. అక్షరధామ్..!



మన సనాతన ధర్మాన్ని, పౌరాణిక వైభవాన్ని చాటిచెబుతున్న ఆధునిక ఆలయాల్లో అక్షరధామ్ ముందు వరుసలో ఉంటుంది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ ఆలయం నవంబర్ 7, 2005న నాటి రాష్ట్రపతి డా. అబ్దుల్ కలామ్ గారి చేతుల మీదగా ఆవిష్కృతమైంది. అద్భుత భారతీయ నిర్మాణ శైలికి, అత్యాధునిక సాంకేతికతకు అసలైన చిరునామాగా దేశ రాజధాని ఢిల్లీలో అలరారుతున్న ఈ ఆలయ విశేషాలు.. మీకోసం.

అక్షరధామ్ ఆలయ నిర్మాణానికి సంకల్పించింది.. స్వామీ నారాయణ మహరాజ్. వీరికే సహజానంద అని పేరు. అయోధ్యకు సమీపంలోని ఛాపయ్యా గ్రామంలో 1781లో ఆయన జన్మించిన స్వామీ నారాయణులు.. తండ్రి వద్ద ఏడేళ్లకే వేద, పురాణాల సారాన్ని గ్రహించారు. పదకొండేళ్ల వయసులో తీర్థ యాత్రలకు శ్రీకారం చుట్టారు. ఏడేళ్ళ తన తీర్థయాత్రా కాలంలో ఆయన భారత సంస్కృతీ రూపాల్ని ఆకళింపుజేసుకుని, చివరకు గుజరాత్‌లో నివసిస్తూ.. సాంఘిక, ఆధ్యాత్మిక విప్లవానికి నాందిపలికారు. 1830లో వీరు పరమపదించారు.



అనంతరం యమునా తీరంలో ఓ భవ్యమైన విష్ణు ఆలయం నిర్మించాలనే స్వామీ నారాయణుల సంకల్పం.. ఆయన వారసుడు బొచాసన్‌వాసి శ్రీ అక్షర పురుషోత్తమ్ స్వామినారాయణ్ సంస్థ (బ్యాప్స్) కు ఆధ్యాత్మిక గురువైన ప్రముఖ్ స్వామి మహరాజ్ (83) ద్వారా సాకారమైంది. ఈ బ్యాప్స్ సంస్థ ఢిల్లీలోనే గాక అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, బ్రిటన్ దేశాలలో సుమారు 600 ఆలయాలను నిర్మించింది.

అక్షరధామ్ అంటే.. పరమాత్ముని శాశ్వత నివాసం అని అర్థం. స్వామీ నారాయణుల పేరిట నిర్మించారు గనుక దీనికి 'స్వామి నారాయణ్ అక్షరధామ్' అంటారు. ఇక్కడి ప్రధాన దైవం.. విష్ణువు. గర్భాలయంలో 11 అడుగుల విష్ణుమూర్తి పంచలోహ విగ్రహం భక్తులకు దర్శనమిస్తుంది. రాజస్థానీ సంప్రదాయాల ప్రకారం నిర్మించిన ఈ ఆలయంలోని పాలరాతి శిల్పాలు, మనదేశపు పలువురు కవులు, సాధుసంతుల విగ్రహాలు భక్తులను మరోలోకానికి తీసుకుపోతాయి. అహ్మదాబాద్ వాస్తు శిల్పి వీరేంద్ర త్రివేది దీని నిర్మాణ భాధ్యతలను తీసుకున్నారు.

రెండు అంతస్తులుగా, 1660 స్తంభాలతో నిర్మించిన ఈ ఆలయం చుట్టూ ఓ ప్రదక్షిణం చేయాలంటే 2 కి.మీ నడవాల్సి ఉంటుంది. 148 రాతి ఏనుగులు ఆలయాన్ని వీపుపై మోస్తున్నట్లుగా నిర్మించారు. 145 కిటికీలతో, 154 శిఖరాలతో అలరారే ఇక్కడి ప్రధానాలయం ఎత్తు 141 అడుగులు కాగా పొడవు 370 అడుగులు, వెడల్పు 316 అడుగులు. దీని నిర్మాణానికి 11 వేల మంది కార్మికులు, 7000 వాలంటీర్లు పనిచేశారు. భూకంపాలు, ప్రకృతి విపత్తులను తట్టుకుని 1000 ఏళ్ల పాటు నిలిచేలా నిర్మించిన ఈ ఆలయ నిర్మాణానికి రూ. 200 కోట్ల రూపాయల ఖర్చైంది. ఈ మొత్తమంతా విరాళాల రూపంలోనే సేకరించటం విశేషం.


అంగుళం స్టీలు కూడా వాడకుండా రాజస్థాన్‌లోని పిండ్వారా, సికంద్రా పట్టణాల నుంచి సేకరించిన వేలాది టన్నుల కెంపు రంగు పాలరాయి, ఇసుక రాయితో దీనిని నిర్మించారు. బదరీనాథ్, కేదార్‌నాథ్, సోమనాథ్, కోణార్క్ ఆలయాల శైలుల స్ఫూర్తితో, వైదిక ఆగమ నియమాల ప్రకారం దీనిని నిర్మించారు. ఆలయానికి భక్తి ద్వార్, మయూర్ ద్వార్ అనే రెండు పెద్ద గేట్లు నిర్మించారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 9 లక్షల మొక్కలు, చెట్లతో భక్తులు ధ్యానం చేసుకునే వనాన్ని ఏర్పాటుచేశారు. ప్రధాన మందిరం పక్కనే కర్మకాండల కోసం.. 9 వేల అడుగుల నిడివి, 2870 మెట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద యజ్ఞకుండం కూడా ఉంది.

ప్రపంచపు అతిపెద్ద హిందూ దేవాలయంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కెక్కిన అక్షరధామ్ దేవాలయ ఇక.. ఈ ప్రాంగణంలోని స్వామీ నారాయణుల మ్యూజియంలో మట్టి విగ్రహాలతో కూడిన ఆయన జీవిత విశేషాలను కళ్లకు కట్టినట్లు వివరించే ఏర్పాట్లున్నాయి. సంస్కృతి విహార్ పేరుతో ఇక్కడ భూగర్భంలో ఏర్పాటు చేసిన ఓ నదిలో భక్తులు పడవ ప్రయాణం చేస్తారు. 12 నిమిషాల ఈ ప్రయాణంలో 10 వేల ఏళ్లనాడు.. మన భారతదేశ జీవిత విధానాన్ని సజీవంగా చూడొచ్చు.



# శిబి చక్రవర్తి జీవన్ముక్తి క్షేత్రం.. చేజెర్ల..!





ఏ శివాలయంలోనైనా పరమేశ్వరుడు పూజలందుకుంటాడు. కానీ.. చేజర్లలోని శివాలయంలో శివభక్తుడైన శిబి చక్రవర్తి లింగాకారంలో పూజలందుకుంటాడు. గుంటూరు జిల్లా నకరికల్లు మండలంలో నరసరావుపేటకు 30 కి.మీ దూరంలో ఉన్న చిన్న గ్రామమైన చేజెర్లలో ఈ శివాలయం ఉంది. ఒకప్పుడు చేరంజెర్లగా పేరున్న ఈ గ్రామమే కాలక్రమంలో చేజెర్లగా మారింది.

ఈ భూమిని జనరంజకంగా పాలించిన 16 మంది చక్రవర్తుల్లో యయాతి ఒకరు. ఆయన కుమారుడైన మాంధాతకి ముగ్గురు కుమారులు. వారే.. శిబి, మేఘదంబరుడు, జీమూతవాహనుడు. వీరిలో శిబి చక్రవర్తి కాగానే.. అతని పెద్ద తమ్ముడైన మేఘదంబరుడు తీర్థయాత్రలు చేయాలని అనుకుంటాడు. దీంతో శిబి.. తన తమ్ముడికి తోడుగా 1500 మంది బలగాలను తోడిచ్చి పంపుతాడు. వీరంతా కశ్మీరం నుంచి బయలుదేరి శ్రీశైలాన్ని దర్శించుకుని, నేటి చేజెర్ల సమీపంలోని ఒక కొండ వద్దకు చేరగా అక్కడ అనేక మంది మునులు మేఘదంబరుడికి కనిపిస్తారు. వారి పరిచయం, సాంగత్యంతో ఆయన తపస్సు చేయటం మొదలుపెడతాడు. ఈ క్రమంలోనే ఆయన శివైక్యం చెందుతాడు. తోడుగా వెళ్లిన బలగాలు.. ఆయనకు అక్కడే అంత్యక్రియలు చేయగా.. ఆ భస్మరాశి నుంచి ఒక శివలింగం ఉద్భవిస్తుంది.

దీంతో మేఘదంబరుడికి తోడుగా వచ్చిన బలగాలు తిరిగి శిబి చక్రవర్తి వద్దకు వెళ్లి జరిగిన సంగతి చెప్పగా.. ఆయన తన రెండవ తమ్ముడైన జీమూత వాహనుడిని వెళ్లి.. అసలు సంగతేంటో కనుక్కొని రమ్మని బలగాలు తోడుగా ఇచ్చి పంపుతాడు. ఆయన అక్కడకు చేరుకుని, అన్నగారి శివలింగం రూపంలో ఉన్న అన్నను చూసి, వైరాగ్యంతో అక్కడే తపస్సు ఆచరించి ఆయన కూడా శివైక్యం చెందుతాడు. తోడుగా వెళ్లిన బలగాలు.. అన్నగారి అంత్యక్రియలు జరిగిన ప్రదేశానికి పక్కనే.. జీమూత వాహనుడి అంత్యక్రియలు నిర్వహించగా అక్కడ కూడా మరో శివలింగం ఆవిర్భవిస్తుంది.

ఈ సంగతి తెలుసుకున్న శిబి చక్రవర్తి.. అక్కడికి తరలి వెళ్లి, శివలింగాల రూపంలో ఉన్న ఇద్దరు తమ్ముళ్లను చూసి, దు:ఖించి, 100 యజ్ఞాలు చేయాలని సంకల్పించి, 99 యజ్ఞాలు పూర్తి చేస్తాడు. చివరి యజ్ఞం జరుగుతుండగా, శిబి చక్రవర్తి నిష్టను పరిశీలించేందుకు శివుడు వేటగాడి రూపంలో, విష్ణువు పావురం రూపంలో, బ్రహ్మ శివుని చేతిలో బాణంగా మారి అక్కడికొస్తారు. వేటగాడిగా ఉన్న శివుడు శిబి చక్రవర్తి యజ్ఞం చేసే చోటికి వచ్చి వెతుకుతుండగా, బాణం తగిలిన పావురం శిబి తొడ మీద వాలి.. శరణు కోరగా శిబి దానికి అభయమిస్తాడు.

అప్పుడు.. ఆ వేటగాడు 'ఈ ఆహారం నాది. నా కుటుంబానికి ఈ పూటకు ఇదే ఆధారం. కనుక దానిని నాకు ఇవ్వు' అని అడగ్గా, దానికి తాను అభయమిచ్చాననీ, కనుక పావురం బరువుకు సమానమైన తన మాంసాన్ని ఇస్తానని చెప్పి ఒప్పిస్తాడు. అనంతరం ఒక తక్కెడ తెచ్చి అందులో ఒకవైపు గాయపడిన పావురాన్ని ఉంచి, తన శరీరంలో నుంచి కొంత మాంసాన్ని కోసం ఉంచుతాడు. ఇలా.. కాళ్లు, చేతులు, చివరికి తానే అందులో కూర్చుంటాడు.

శిబి త్యాగానికి బిత్తరపోయిన త్రిమూర్తులు తక్షణం.. తమ రూపాలను ధరించి..శిబికి తిరిగి పూర్వరూపాన్ని ప్రసాదించి వరం కోరుకోమని కోరగా, తనకు, తన సోదరులకు కైలాస ప్రాప్తిని ఇవ్వటంతో బాటు తాను ఇక్కడే లింగరూపంగా ఉండిపోవాలని కోరతాడు. నాటి శిబి మోక్షం పొందిన చోటనే ఆయన తల లేని మొండెమే నేటి కపోతేశ్వర లింగంగా మారింది. ఈ లింగానికి వెనక వేటగాడు, పావురం కనిపిస్తాయి. శిబి త్యాగానికి కదిలిపోయిన దేవగణాలంతా నాడు స్వర్గం నుంచి ఆకాశగంగా జలంతో అభిషేకం చేసిన నీరే.. ఓంకార నదిగా మారింది. దానినే నేడు 'ఓగేరు' అంటున్నారు.

ఇక.. ఆలయ విశేషాలను పరిశీలిస్తే.. ఇక్కడి స్వయంభువుగా ఉన్న శివలింగం శిరస్సు లేని మొండెం ఆకారంలో, చతురస్రాకారపు వేదిక మీద ఉంటుంది. ఈ లింగం చుట్టూ.. శరీరాన్ని కోసి మాంసం తీసినట్లుగా గుంతలు పడి ఉంటుంది. ఈ శివలింగానికి అభిషేకం చేసిన నీరు గర్భాలయం నుంచి బయటికి పోయే మార్గం లేదు. నాడు శిబి చక్రవర్తి తన రెండు చేతులూ నరికి ఇచ్చినందుకు గుర్తుగా ఈ లింగానికి కుడి, ఎడమవైపు రెండు బిలాలుంటాయి. వీటిలో కుడిబిలములో ఒక బిందె నీరు మాత్రమే పడతుంది. ఎడమబిలంలో ఎన్ని నీళ్ళు పోసినా నిండదు. గతంలో ఒకసారి ఆ ఎడమబిలాన్నినీటితో నింపే ప్రయత్నం చేయగా, అందులో నుంచి పొగ, మంటలు వచ్చాయని, అప్పుడు అపరాధ శాంతి చేశారని చెపుతారు. అంతేకాకుండా కుడిబిలంలో పోసిన నీరు మరునాటికి పచ్చిమాంసపు వాసన వస్తుందని చెపుతారు. ఈ నీటిని ప్రతిరోజు కుంచెకోలతో తీస్తారట. అందుకే దీన్ని శల్యలింగంగా చెపుతారు. లింగానికి సహజ యజ్ఞోపవీతం కనిపిస్తుంది.

ఈ ఆలయం చేజర్ల గ్రామానికి వాయువ్య దిశగా ఉంటుంది. తూర్పు ముఖంగా ఉండే ఆలయంపై చిన్న సాదాసీదా గోపురం ఉంటుంది. స్వామివారికి ఎడమవైపు మండపంలో శ్రీ పార్వతీదేవి కొలువు తీరి ఉంది. ఆలయానికి బయట దక్షిణంగా గతంలో 56 అడుగుల పొడవైన చెట్టు ఉండేది. అది 1917లోనే కూలిపోయింది. ఈ ఆలయ నిర్మాణాన్ని వాస్తుశాస్త్రంలో 'హస్తిప్రస్త' (ఏనుగు వీపు) అని అంటారు. ఈ ఆలయంలో 9 శాసనాలున్నాయి. వాటిలో రెండు శాసనాల ప్రకారం.. కపోతీశ్వరుని చుట్టూ 4,444 లింగాలున్నాయి. మరో రెండు శాసనాలు క్రీ.శ.1069, 1087 కు చెందినవి. అలాగే విజయనగర కాలపు శాసనాలు కూడా ఇక్కడ చాలా వున్నాయి.

# వందేళ్ల చరిత్ర కలిగిన చింతామణి నాటకం నిషేదం కారణాలేమిటి?

చింతామణి ' నాటకాన్ని ఆంధ్రప్రదేశ్ లో నిషేధించిన విషయం నిజమే. ఇందుకు కారణం ఆర్యవైశ్య సంఘ నాయకులు, జగన్మోహన్ రెడ్డి గారి మంత్రివర్గంలో సంబంధిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి గారి వత్తిడులని సమాచారం. ఎప్పటినుంచో ఆర్యవైశ్యులు చింతామణి నాటకాన్ని నిషేధించమని పోరాడుతున్నారు. నాటకంలో సుబ్బిశెట్టి పాత్ర ద్వారా తమ కులాన్ని కించపరుస్తున్నారని, అశ్లీల పదాలు ఉపయోగిస్తున్నారని వారి ఆవేదన. ఈ కారణంగా ఈ నాటకాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసింది.

### అసలు చింతామణి ఏమిటి?

అభ్యుదయ భావాలు కలిగిన కాళ్ళకూరి నారాయణ రావు గారు వేశ్యా వృత్తికి వ్యతిరేకంగా 'చింతామణి' నాటకాన్ని 1920 లో రచించారు. 1923లో ప్రచురించారు. ఇది ప్రచురితం కాకుండానే, దాదాపు 300 ప్రదర్శనలు జరిగాయి. ప్రచురణానంతరం గ్రామగ్రామాన వేలాది ప్రదర్శనలు నిర్వహించారు. ఎందరో కళాకారులకు ఇది జీవనోపాధి కల్పించింది. ఏ ఉత్సవ పందిరి అయినా, మొదట చింతామణి నాటకాన్ని ఎంపిక చేశాకా, మిగిలిన ప్రదర్శనల గురించి ఆలోచించేవారు. ఇది చలనచిత్రంగానూ వచ్చి, ప్రేక్షకుల మన్ననలు పొందింది.

### మరి ఎందుకు వ్యతిరేకత?

నిజానికి కాళ్ళకూరి వారి రచనలో ఎక్కడా అశ్లీల పదాలు లేవు. కొంత కాలానికి ఆర్వపల్లి సుబ్బారావు, గుండేపల్లి జగన్నాధం వంటి నటులు ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలు, ప్రాంతాలకు అనుగుణంగా కులాలు, వ్యక్తుల పేర్లు చొప్పించి ప్రదర్శనలు ఇచ్చేవారు. దీన్ని అన్ని నాటక సమాజాల వారూ అనుసరించారు. చివరికి అసలు రచనకు, ప్రదర్శనకు తేడా తెలియని పరిస్థితి ఏర్పడింది. చివరికి వారి శారీరక రంగుపైనా, వ్యాఖ్యలు చేసారు. ఇది వైశ్య సామాజిక వర్గానికి బాధ కలిగించింది. ఈ ధోరణి శృతి మించి మూడు దశాబ్దాల నాడు రాజమహేంద్రవరం లో ఆ కులాన్ని కించపరిచే ఓ సంభాషణ ఉపయోగించారు. దాంతో అక్కడున్న ఆర్యవైశ్యులతో పాటు, ఇతరులు కూడా వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అప్పటి కి వేదికపై నటీనటులు క్షమాపణ చెప్పడంతో సర్దుమణిగింది. క్రమంగా తెలుగు నాట ఆర్యవైశ్యులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. నిజానికి అప్పట్లోనే ఆర్యవైశ్యుల గొప్పదనం, గాంధీజీతో సహా ప్రముఖుల గొప్పదనాన్ని



సుబ్బిశెట్టి పాత్ర ద్వారా చెప్పేవారు. అయినా వారికి అసంతృప్తి మిగిలిపోయింది. ఇందులో శ్రీహరిగా ఎక్కువగా పురుషులే నటించేవారు. దీంతో అశ్లీల సంభాషణలకు హద్దు లేకుండాపోయింది. ఈ నాటకంలో బ్రాహ్మణులనూ కించపరిచే సంభాషణలు కల్పించారు. ఈ సామాజిక వర్గంలోని రెండు ప్రధాన శాఖలు నియోగ, వైదికుల గురించి లోకువగా మాట్లాడినా, బ్రాహ్మణులు మాత్రం నాటకాన్ని వ్యతిరేకించలేదు.

### అసలు రచన..

కాళ్ళకూరి వారి మూల రచనలో చింతామణి ఓ వేశ్య(శ్రీహరి)కుమార్తె. తల్లి బలవంతంపై వృత్తిని చేపట్టినా అది మంచిపని కాదనే స్పృహతోనే గడిపింది. భవానీ శంకరుడు, బిల్వ మంగళుడు సద్బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి చింతామణి పట్ల ఆకర్షితులై సర్వం కోల్పోతారు. అలాగే సుబ్బిశెట్టి. చివరికి చింతామణి రక్తిని వదలి యోగినిగా మారింది. తాను సంపాదించిన ఆస్తిని త్యాగం చేస్తుంది. బిల్వ మంగళుడు పీఠాధిపతిగా మారి భక్తి ప్రచారం చేస్తాడు. నాటకం చివరిదాకా చూసినవారు, మారిన సంఘటనలు చాలా ఉన్నాయి. అయితే మూల రచనను దాటి, జనరంజకంగా ఉండేందుకు వెకిలి హాస్యం సృష్టించారు. ఇది ఏ స్థాయికి చేరుకుందంటే.. మూలంలో సుబ్బిశెట్టి దృశ్యాలకు, నిడివికి నాలుగురెట్లు పెరిగింది. దీంతో యువతరం వెర్రిమొర్రిగా చూశారు. వేశ్యాలోలత్వం వల్ల సమాజం ఎంత నష్టపోతుందో చివరి దృశ్యాల్లో కళ్ళకు కట్టినట్లు రచించారు. పూర్తి స్థాయిలో నాటకం ప్రదర్శిస్తే, పూర్తయ్యేసరికి తెల్లారిపోతుంది. వికట హాస్యానికి అలవాటు పడ్డవాళ్ళు సుబ్బిశెట్టి నిష్క్రమించగానే వెళ్లిపోతుంటారు.

చివర్లో.. " స్వానుభవమున చెప్పుచుంటి..సానికొంపలకు పోకుడో చవటలారా " ..అని సందేశాత్మకంగా సుబ్బిశెట్టి పాడే పద్యం చూసేవారు కొద్దిమందే. ఇలాంటి మంచి పద్యం ఆ పాత్ర నోటివెంట వస్తుందని చాలామందికి తెలియదు!

### చింతామణి నాటకంలో ఓ దృశ్యం

శ్రీహరి: బాబు గారూ. మీది చింతపండు వ్యాపారమా?

సుబ్బిశెట్టి: చింతపండు, పప్పులు, ఉప్పులు.. ఒకటేంటి..అన్నీ. ఏం నీకేం కావాలి?

శ్రీ: జీడిపప్పు ఓ బస్తా. పిస్తా ఓ బస్తా.. ఇంకా%౫..

%సు: ఏంటీ! ఈ బస్తాలన్నీ మీరు తింటానికా, అమ్మేసుకోటానికా?

శ్రీ: లేదండీ అల్లుడు గారూ. మీలాంటి పెద్దవారు వచ్చినప్పుడు ఉప్మాలోనో, పాకం పట్టి ఉండలుగా చేసి ఇస్తాం

సు: సరే లత్తప్పా. అన్నీ బాగానే అడిగావు. ఒకటి మాత్రం మరిచిపోయావ్. అదే గన్నేరు పప్పు!

శ్రీ: అమ్మో. చచ్చిపోతాం.

ఇందులో అశ్లీలం లేదు. కాకపోతే తెలుగు వాడి సహజమైన వెటకారం ఉంటుంది. ఇలాంటి సంభాషణలు ఉంటే ఎవరు కాదనగలరు?

### కళాకారుల ఆవేదన

"మాకూ సంఘాలు ఉన్నాయి. అవసరమైనపుడల్లా ప్రభుత్వానికి బాసటగా నిలిచ్చాం. ఈ ప్రభుత్వం ఎన్నో వర్గాల ప్రజలకు సాయం చేస్తోంది. కరోనాతో ఉపాధి కోల్పోయాం. అయినా ప్రభుత్వం మాకు సాయం చేయలేదు. అదేమీ లేకపోగా వంద సంవత్సరాలుగా మాలో ఎందరికో అన్నం పెడుతున్న చింతామణి ని ఒక్క జీవోతో రద్దు చేయడం ఎంతవరకు సబబు. కనీసం ఒక్క కళా సంఘాన్ని అయినా సంప్రదించలేదు." అంటూ పత్రికలవారి వద్దా, ప్రసార మాధ్యమాల్లోనూ వాపోతున్నారు. మా అభిప్రాయాలకు విలువ లేదా అని ప్రశ్నిస్తున్నారు.

### ఇప్పుడేం జరుగుతోంది.

చింతామణి నాటకాన్ని రద్దు చేయడం పట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కళాకారులు సమావేశాలు నిర్వహించి, నిరసన వ్యక్తం చేస్తున్నారు. కావాలంటే మూల రచన పరిశీలించి, నాటక ప్రదర్శనకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు. వైశ్యుల మనోభావాలు దెబ్బతినకుండా సంభాషణలు మార్చుతామని చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.

# బాదం ఆధారిత డెజర్ట్



ఆహారం మరియు డెజర్ట్‌లను ఆస్వాదించడానికి అనువైన ఒక సీజన్. ముఖ్యంగా మీరు మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులతో బాధ పడుతూ వున్నట్లయితే, మీరు తినే తీపి వంటకాల గురించి జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. మీరు ఈ చలికాలంలో ఏదైనా తీపి పదార్ధాలను కోరుకుంటుంటే, రుచికరమైన బాదం మరియు క్యారెట్ హల్వా రెసిపీని ప్రయత్నించండి. మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చుకోవడానికి ఇది మంచి సమయం ఎందుకంటే అవి ఈ సీజన్‌లో ఎక్కువగ వస్తాయి. ఆరోగ్యకరమైన రీతిలో దృష్టిని ప్రోత్సహించడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు గుండె ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇవి అందిస్తాయి. అదనంగా, కొన్ని బాదంపప్పులను వంటలలో చేర్చడం వల్ల రుచి పరంగా మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని మరియు పోషక లక్షణాలను కూడా పెంచుతుంది. బాదంపప్పును క్యారెట్‌తో కలిపి హల్వా చేయడం చాలా సులభమైన వంటకం మాత్రమే కాదు, చాలా రుచికరమైన మరియు ఆరోగ్యకరమైనది కూడా. ఈ బాదములలో విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లావిన్, జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శక్తిని అందించటం మాత్రమే కాకుండా, కండర ద్రవ్యరాశి పెరుగుదల మరియు నిర్వహణకు దోహదం చేస్తాయి. ఈ శీతాకాలంలో మీరు తయారుచేసే వంటలలో కొన్ని బాదంపప్పులను జోడించడం వల్ల చర్మం మరియు గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ప్రచురించబడిన ఆయుర్వేదం, సిద్ధ మరియు యునాని గ్రంథాల ప్రకారం, బాదం చర్మ ఆరోగ్యానికి మంచిది మరియు చర్మ కాంతిని పెంచుతుంది. అదనంగా, బాదం యొక్క సంతృప్తికరమైన లక్షణాల వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కాబట్టి, బాదంపప్పును మీ ఆహారంలో మరియు వంటలలో చేర్చుకోవడం శీతాకాలంలో మంచి ఆలోచన. ఇది వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముందుగా, సులభంగా తయారు చేయగల మరియు రుచికరమైన బాదం మరియు క్యారెట్ హల్వాను ప్రయత్నించండి. దిగువ దీని రెసిపీని చూడండి.

**బాదం మరియు క్యారెట్ హల్వా క్రంబుల్**

**ఆరుగురికి సరిపడా...**

| **పదార్థాలు** | **పరిమాణం** |
|---|---|
| క్యారెట్ | కిలో |
| పూర్తి క్రీమ్ పాలు | లీటరు |
| చక్కెర | కప్పు |
| యాలకులు (పొడి) | 4 . |
| నెయ్యి | 2 టేబుల్ స్పూన్లు |
| బాదం (బ్లాంచ్డ్) | కప్పు |

క్రంబుల్ కోసం

| | |
|---|---|
| ఆల్-పర్పస్ పిండి | కప్పు |
| వెన్న (లవణరహితం) | కప్పు |
| చక్కెర | కప్పు |
| బాదం | కప్పు |

**తయారీ విధానం :**

ఒక పాన్‌లో, పాలు మరియు క్యారెట్‌లను కలిపి, పాలు 3/4 వంతుకు తగ్గే వరకు ఉడికించాలి.

దానికి యాలకుల పొడి, నెయ్యి, పంచదార కలపండి. బాగా మిక్స్ చేయాలి .

ముక్కలుగా చేసి, బ్లాంచ్ చేసిన బాదంపప్పులను వేసి బాగా కలపాలి.

క్రంబ్ల్ కోసం, పిండి, వెన్న, పంచదార మరియు రుబ్బిన బాదం పప్పులను బ్రెడ్‌క్రంబ్‌లను పోలి ఉండే వరకు రుద్దండి.

రంగు బంగారు గోధుమ రంగులోకి వచ్చే వరకు 180ళిసి వద్ద క్రంబుల్‌ను కాల్చండి.

గజర్ హల్వాను ముక్కలుగా చేసి రోస్టెడ్ బాదంపప్పులతో సర్వ్ చేయండి.

**పోషకాహార విశ్లేషణ**

కేలరీలు 3705 ప్రోటీన్ 65.5 గ్రా, మొత్తం కొవ్వు 216.2 గ్రా , సాచురేటెడ్ కొవ్వులు 77.6 గ్రా, మోనో సాచురేటెడ్ కొవ్వులు 63.9 గ్రా. బహుళ సాచురేటెడ్ కొవ్వులు 22.6 గ్రా. కార్బోహైడ్రేట్లు 373.9 గ్రా ఫైబర్ 43.2 గ్రా, కొలెస్ట్రాల్ 306 ఎంజి సోడియం 359.4 ఎంజి.కాల్షియం 1141.8 ఎంజి మెగ్నీషియం 633.9 ఎంజి, పొటాషియం 3329.5 ఎంజి విటమిన్ ఈ 39.7 ఎంజి,

కింగ్ అక్కినేని నాగార్జున కథానాయకుడిగా నటించిన సినిమా 'నా సామి రంగ'. సంక్రాంతి బరిలో విడుదల చేయాలని పట్టుబట్టి మరీ మూడు నెలల్లో సినిమా పూర్తి చేశారు. 'సోగ్గాడే చిన్ని నాయనా', 'బంగార్రాజు' సినిమాలను సంక్రాంతికి విడుదల చేసి విజయాలు అందుకున్న నాగార్జున... 2024 సంక్రాంతికి 'నా సామి రంగ' సినిమాతో విజయం అందుకుంటారా? దర్శకుడిగా పరిచయమైన విజయ్ బిన్నీ ఎలా చేశారు? ఈ రివ్యూలో చూద్దాం.



# నాగార్జున 'నా సామి రంగ' రివ్యూ

కథ:

కిష్టయ్య (నాగార్జున) అనాథ. చిన్నతనంలో అంజి ('అల్లరి' నరేష్) తల్లి అతడిని చేరదీస్తుంది. ఆమె మరణం తర్వాత ఒకరికొకరు తోడుగా... అన్నదమ్ముల కంటే ఎక్కువగా కిష్టయ్య, అంజి కలిసి మెలిసి ఉంటారు. చిన్నప్పుడు తమకు సాయం చేసినందుకు అంబాజీపేట ఊరి ప్రెసిడెంట్ పెద్దయ్య (నాజర్)కు అమితమైన గౌరవం ఇస్తారు. కిష్టయ్య అంటే పెద్దయ్య కూడా అంతే ప్రేమ చూపిస్తారు.

కిష్టయ్య, వరాలు (ఆషికా రంగనాథ్) ప్రేమించుకుంటారు. ఆ ప్రేమ విషయాన్ని పెద్దయ్యకు చెప్పడానికి వస్తారు. వరాలు తండ్రి వరదరాజులు (రావు రమేశ్) పెద్దయ్య కుమారుడు దాసు (షబ్బీర్ కాళ్లరక్కల్)కి తన కుమార్తెను ఇచ్చి పెళ్లి చేయాలని సంబంధం కుదుర్చుకోవడానికి వస్తాడు. కిష్టయ్య, వరాలు ప్రేమ వ్యవహారం తెలిసి కొడుక్కి అనుకున్న సంబంధాన్ని వదిలేస్తాడు పెద్దయ్య.

కిష్టయ్యకు వరాలును ఇచ్చి పెళ్లి చేయడానికి ఆమె తండ్రి ఒప్పుకున్నాడా? తాను పెళ్లి చేసుకోవాలనుకున్న అమ్మాయి కిష్టయ్య కోసం తనను వదిలేయడాన్ని ఎంత మాత్రం సహించలేని దాసు ఏం చేశాడు? పొరుగూరు జగన్నపేట ప్రెసిడెంట్ కుమార్తె కుమారి (రుక్సార్ థిల్లాన్)తో అంబాజీపేట కుర్రాడు భాస్కర్ (రాజ్ తరుణ్) ప్రేమ కారణంగా రెండు గ్రామాల మధ్య ఎటువంటి పరిస్థితి ఏర్పడింది? కిష్టయ్య, అంజిలను చంపాలనుకున్న దాసు ప్లాన్ వర్కవుట్ అయ్యిందా? లేదా? అనేది సినిమా.

విశ్లేషణ:

పల్లెటూరి నేపథ్యంలో కథలు వచ్చేసరికి నాగార్జునలో హుషారు వస్తుంది. అది స్క్రీన్ మీద మరోసారి కనిపించింది. లుంగీ, షర్టు వేసి గోదావరి యాసలో 'నా సామి రంగ' అంటూ ఫెంటాస్టిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఆయనకు ధీటుగా అంజి పాత్రలో 'అల్లరి' నరేష్ అద్భుతంగా నటించారు. 'గమ్యం' తర్వాత ఆయనకు ఆ స్థాయిలో పేరు తీసుకొచ్చే పాత్ర అవుతుంది.

సాధారణంగా హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ డిస్కషన్ పాయింట్ అవుతుంది. 'నా సామి రంగ' సినిమాకు వస్తే... నాగార్జున %డ% 'అల్లరి' నరేష్ కెమిస్ట్రీ, ఆ బాండింగ్ గురించి ప్రేక్షకులు సైతం మాట్లాడతారు. అల్లరి నరేష్, మిర్నా మీనన్ ఫస్ట్ నైట్ సీన్, హీరో హీరోయిన్లు నాగార్జున, ఆషిక మధ్య కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నాగ్, నరేష్ మధ్య డైలాగులు ప్రతి ఒక్కర్నీ నవ్విస్తాయి. వీలు కుదిరిన ప్రతిసారీ ప్రసన్న కుమార్ మంచి సంభాషణలు రాశారు.

వరాలు పాత్రలో హీరోయిన్ ఆషికా రంగనాథ్ అందంగా కనిపించారు. అద్భుతంగా నటించారు. నాగార్జున, ఆషిక మధ్య సీన్లను చక్కగా రాశారు. షబ్బీర్ విలనిజం బావుంది. నాజర్, రాజ్ తరుణ్, మిర్నా మీనన్, భరత్ రెడ్డి, రవి వర్మ, హర్షవర్ధన్ తదితరులు తమ పాత్రల పరిధి మేరకు నటించారు.

'నా సామి రంగ'లో నటీనటులంతా బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. అయితే... కథ %డ% కథనంలో కొత్తదనం లేదు. రొటీన్‌గా ఉంటుంది. ఇంతకు ముందు సినిమాల్లో చూసేశాం అన్నట్లు ఉంటుంది. కానీ, కమర్షియల్ ప్యాకేజీగా ప్రజెంట్ చేయడంలో దర్శకుడిగా పరిచయమైన విజయ్ బిన్నీ కొంత సక్సెస్ అయ్యారు. సినిమాలో మాస్ కామెడీ అండ్ మూమెంట్స్ ఉన్నాయి. యాక్షన్ సీన్లు బాగా డిజైన్ చేశారు. అయితే, కాన్ఫ్లిక్ట్ బలంగా లేవు. రెండు ఊర్ల మధ్య గొడవ, హీరో %డ% విలన్ మధ్య గొడవకు చూపించిన కారణా ఇంతకు ముందు చూసినట్టు ఉంటాయి.

కీరవాణి పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు బలంగా నిలిచాయి. రూరల్ బ్యాక్ డ్రాప్ సినిమాలు అంటే కీరవాణి బెస్ట్ అనేలా కొన్ని సీన్లకు ఆయన రీ రికార్డింగ్ ఇచ్చారు. శ్రీనివాసా చిట్టూరి ప్రొడక్షన్ వేల్యూస్ పర్వాలేదు. సంక్రాంతి టార్గెట్ పెట్టుకుని స్పీడుగా చేయడంతో కొన్ని సన్నివేశాల్లో సీజీ వర్క్ 100 పర్సెంట్ పర్ఫెక్ట్‌గా రాలేదు.

చివరగా...

'నా సామి రంగ' మాస్ ఎంటర్‌టైనర్. సంక్రాంతి ఫెస్టివల్ మూడ్ ఫిల్మ్. నాగార్జున, నరేష్, ఆషిక నటన ఆకట్టుకుంటుంది. సినిమాలో కామెడీ ఉంది. మాంచి యాక్షన్ సీన్లు ఉన్నాయి. కీరవాణి సంగీతం ఉంది. కమర్షియల్ ప్యాకేజ్ ఫిల్మ్. కానీ, కథలో బలం లేకపోవడంతో కొన్ని చోట్ల తేలిపోయింది. ఎటువంటి అంచనాలు పెట్టుకోకుండా వెళితే ఎంజాయ్ చేయవచ్చు.

వెంకటేష్‌కు కుటుంబ ప్రేక్షకులలో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే... ఆయనలో మాంచి మాస్ హీరో ఉన్నారు. ధర్మ చక్రం, గణేష్, లక్ష్మీ, తులసి సినిమాల్లో యాక్షన్ సీక్వెన్సుల్లో ఎక్స్ట్రాడినరీగా చేశారు. వెంకీ నుంచి కుటుంబ ప్రేక్షకులు ఆశించే ఎమోషన్స్, సెంటిమెంట్‌తో పాటు మాస్ అంశాలు 'సైంధవ్'లో పుష్కలంగా ఉన్నాయని ట్రైలర్ చూశాక అనిపించింది. మరి, సినిమా ఎలా ఉంది? 'హిట్' సిరీస్ తీసిన దర్శకుడు శైలేష్ కొలను ఈ సినిమా ఎలా తీశారు? అనేది రివ్యూలో చూద్దాం.

కథ:

సైంధవ్ కోనేరు (వెంకటేష్) చంద్రప్రస్థలో పోర్ట్ ఉద్యోగి. పాప గాయత్రి (సారా పాలేకర్) అంటే అతనికి ప్రాణం. మనోజ్ఞ (శ్రద్ధా శ్రీనాథ్) క్యాబ్ డ్రైవర్. సైంధవ్ పక్కింట్లో ఉంటుంది. భర్త (గెటప్ శ్రీను) కొట్టడంతో అతడి మీద కేసు పెట్టి ఇంటికి వచ్చేస్తుంది. సైంధవ్ అంటే మనోజ్ఞకు ప్రాణం. అతని బిడ్డను తన కన్నకుతురిలా చూసుకుంటుంది. ఒక రోజు గాయత్రి ఉన్నట్టుండి కింద పడిపోతుంది. పాపకు ఎస్ఎంఏ వ్యాధి ఉందని, బతకాలంటే రూ. 17 కోట్లు ఖరీదు చేసే ఇంజెక్షన్ చేయాలని డాక్టర్లు చెబుతారు.

సైంధవ్ ఫ్యామిలీ హిస్టరీ పక్కన పెడితే... ఒక రోజు చంద్రప్రస్థ పోర్టుకు భారీ ఎత్తున గన్స్, డ్రగ్స్, ఫేక్ కరెన్సీ వస్తాయి. కస్టమ్స్ అధికారి మూర్తి (జయప్రకాష్) సీజ్ చేసి, ప్రెస్ మీట్ పెట్టి మరీ వివరాలు వెల్లడిస్తారు. మిత్రా (ముఖేష్ రుషి), వికాస్ మాలిక్ (నవాజుద్దీన్ సిద్దిఖీ), మైఖేల్ (జిష్షు సేన్ గుప్తా) తదితరులు భాగస్వామిగా ఉన్న కార్టల్ బృందానికి చెందినవి. వాటి కోసం మూర్తి దగ్గరకు వికాస్ తన మనుషుల్ని పంపిస్తే సైంధవ్ చంపేస్తాడు. సైకో అలియాస్ సైంధవ్ కోనేరు మళ్లీ వచ్చాడని తెలిసి మిత్రా సహా గ్యాంగ్‌స్టర్స్ అందరూ ఒక్కసారి షాక్ అవుతారు.

సైకో ఫ్లాష్ బ్యాక్ ఏంటి? కార్టల్ పెద్దలు, సైంధవ్ మధ్య ఏం జరిగింది? తన పాపకు ఇంజెక్షన్ చేయించాలని సైంధవ్ ప్రయత్నిస్తుంటే వికాస్ ఎందుకు అడ్డు పడ్డాడు? ఇంజెక్షన్ కోసం డ్రగ్స్, గన్స్, ఫేక్ కరెన్సీని వికాస్‌కు సైంధవ్ ఇచ్చేశాడా? చివరకు ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.



విశ్లేషణ:

థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు... కథపై నమ్మకంతో 'సైంధవ్' తీశారా? లేదంటే హీరో క్యారెక్టరైజేషన్ మీద నమ్మకం పెట్టుకుని సినిమా తీశారా? అని సందేహం కలుగుతుంది. 'సైంధవ్' కథ ఏమీ కొత్తది కాదు. 'బాషా' రోజుల నుంచి చూస్తున్న రొటీన్ ప్యాటర్న్ స్క్రీన్ ప్లే %డ% స్టోరీయే. గతాన్ని పక్కనపెట్టి సామాన్యుడిగా బతికే హీరోకి సమస్య వస్తే... మళ్లీ పాత శత్రువులతో యుద్ధం చేయాల్సి వస్తే... ఈ కథ మొదలైన కాసేపటికి క్లైమాక్స్ ఎలా ఉండబోతుందనే క్లారిటీ వస్తుంది.

'సైంధవ్' చూస్తున్నప్పుడు... కమల్ హాసన్ 'విక్రమ్', రజనీకాంత్ 'జైలర్' గుర్తుకొస్తే అది ప్రేక్షకుల తప్పు కాదు. ఎందుకంటే... మూడు సినిమాల మధ్య సిమిలారిటీస్ కొన్ని ఉన్నాయి. హీరోలు వయసుకు తగ్గ పాత్రలు చేయడం, వాళ్ల కుటుంబ నేపథ్యం ఒకేలా ఉంటాయి. కాకపోతే ఓ తేడా ఏమిటంటే... 'విక్రమ్', 'జైలర్' సినిమాల్లో హీరోలు తాత పాత్రలు చేశారు. ఇందులో వెంకీ తండ్రి రోల్ చేశారు. విక్రమ్, జైలర్ హీరోలు ముందు నుంచి మంచోళ్లు. 'సైంధవ్'లో హీరో హాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీ 'జాన్ విక్'లో హీరో తరహాలో ముందు గ్యాంగ్‌స్టర్స్ దగ్గర పని చేసి, వాళ్లకు దూరంగా బతుకుతుంటాడు. బాషా టైపులో. హాలీవుడ్ సినిమాలు చూసే ప్రేక్షకులకు అయితే జాన్ విక్ ఎక్కువ గుర్తుకొస్తుంది. ఆ సిరీస్ సీన్లు 'సైంధవ్'లో చాలా ఉన్నాయి. కథ, క్యారెక్టర్ల విషయంలో శైలేష్ కొలను 'జాన్ విక్'ను యాజ్ ఇట్ ఈజ్ ఫాలో అయ్యారు. అయితే... ఆ మేజిక్ క్రియేట్ చేయడంలో ఫెయిల్ అయ్యారు.

గతంలో మనం చూసిన సినిమాలన్నీ పక్కన పెట్టేసి... 'సైంధవ్'ను కొత్త సినిమాగా చూద్దామని ప్రయత్నించినా సరే శైలేష్ కొలను తీసిన తీరు ఆకట్టుకోవడం కష్టం. ఈ సినిమాలో సెంటిమెంట్, యాక్షన్, ఎమోషన్... అన్నీ ఉన్నాయి. అయితే... పూలు అన్నిటినీ చక్కగా పేరిస్తే దండ అందంగా కనిపిస్తుంది. లేదంటే చిందర వందరగా ఉంటుంది. ఈ సినిమా కూడా అంతే! సన్నివేశాల మధ్య కనెక్షన్ ఉండదు. సంతోష్ నారాయణన్ అందించిన పాటలు పర్వాలేదు. కానీ, నేపథ్య సంగీతం అసలు బాలేదు. హీరోయిజాన్ని అసలు ఎలివేట్ చేయలేదు. నిర్మాణ విలువలు బావున్నాయి.

సైంధవ్ పాత్రకు వెంకటేష్ ప్రాణం పోశారు. ఎమోషనల్ సీన్స్ ఎంత బాగా చేశారో... అంతే ఎఫెక్టివ్‌గా ఫైట్స్ చేశారు. యాక్షన్ సీక్వెన్సుల్లో ఆయన చూపించిన ఈజ్ బావుంది. నవాజుద్దీన్ సిద్దిఖీ సైతం బాగా చేశారు. హిందీ, తెలుగు మిక్స్ చేస్తూ ఆయన చెప్పే డైలాగులు బావున్నాయి. చివరకు వచ్చేసరికి ఆ డైలాగ్స్ కూడా బోర్ కొడతాయి. హిందీలో ఆయన డైలాగ్ చెబుతూ ఆండ్రియాను ట్రాన్స్‌లేట్ చేయమని అడుగుతుంటే 'ఇక చాలు' అని చెప్పాలనిపిస్తుంది.

వెంకటేష్, నవాజుద్దీన్ క్యారెక్టర్లు, ఆ క్యారెక్టరైజేషన్ల మీద పెట్టిన కాన్సంట్రేషన్ ఇతర ఆర్టిస్టుల మీద దర్శకుడు శైలేష్ కొలను పెట్టలేదు. తమిళ హీరో ఆర్యది అతిథి పాత్ర తరహాలో ఉంటుంది. శ్రద్ధా శ్రీనాథ్, ముఖేష్ రుషి, జిష్షు సేన్ గుప్తా, రుహానీ శర్మ, జయప్రకాష్ తదితరులు తమ తమ పాత్రల పరిధి చేశారు. అయితే, ప్రతి ఒక్కరిది రొటీన్ రోల్. సర్‌ప్రైజ్ ఏం ఉండవు.

సైకో... సైంధవ్ కోనేరుగా వెంకటేష్ బాగా చేశారు. ఆయన నటన, యాక్షన్ సీక్వెన్స్ నచ్చుతాయి. అయితే... సినిమా మాత్రం డిజప్పాయింట్ చేస్తుంది. విక్రమ్, జైలర్ తరహాలో కమర్షియల్ ఎంటర్‌టైన్మెంట్ ఇవ్వడంలో 'సైంధవ్' ఫెయిల్ అయ్యింది.


ఆషికా రంగనాథ్